ప్రజాశక్తి

శనివారం 3 ఫిబ్రవరి 2024

8 పేజీలు

విశాఖపట్నం అనకాపల్లి

క్రీడాభిమానులతో కిక్కిరిసిన ఎసిఎ - విడిసిఎ స్టేడియం

క్రికెట్ జోష్

- ఎసిఎ - విడిసిఎ స్టేడియం వద్ద అభిమానుల సందడి
- ఆకట్టుకున్న భారత్ ఓపెనర్ యశస్వి జైస్వాల్
- రెండో టెస్టు తొలి రోజు ఇంగ్లండ్‌కు 6 వికెట్లు

ప్రజాశక్తి - పిఎం.పాలెం

క్రికెట్ అభిమానుల సందడితో వైజాగ్‌లో పండగ వాతావరణం నెలకొంది. శుక్రవారం నుంచి పిఎం.పాలెంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఎసిఎ - విడిసిఎ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య రెండో టెస్టు మ్యాచ్ ప్రారంభమవగా తిలకించేందుకు రాష్ట్ర నలుమూలల నుంచీ క్రీడాభిమానులు తరలివచ్చారు. ఇంగ్లండ్ నుంచీ పెద్ద ఎత్తున ప్రేక్షకులు తరలిరావడం విశేషం. గతంలో ఏ మ్యాచ్‌కూ రానంతగా ఈ మ్యాచ్‌ను తిలకించేందుకు జనం రావడంతో స్టేడియం పరిసర ప్రాంతాలు కిక్కిరిసి పోయాయి. క్రీడాభి మానులకు ఎలాంటి ఇబ్బందులూ కలగ కుండా ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పి.శరత్ చంద్రారెడ్డి, ఎస్ఆర్.గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అవసరమైన ఏర్పాట్లు చేశారు. మ్యాచ్ సందర్భంగా రోజుకు రెండు వేల మంది చొప్పున విద్యార్థులకు ఉచిత ప్రవేశం కల్పించాలని ముందుగా నిర్ణయించినా అందుకు రెట్టింపుగా వచ్చినా ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారినీ స్టేడియంలోకి మిగతా 2లో..

పరుగు తీస్తున్న రోహిత్‌శర్మ, జైస్వాల్

వికెట్ తీసిన ఆనందంలో ఇంగ్లండ్ క్రికెటర్లు

బ్యాంకాక్, కౌలాలంపూర్లకు నేరుగా విమానాలు

ఏప్రిల్ నుంచి సేవలు ప్రారంభించనున్న ఎయిర్ ఆసియా

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విశాఖ విమానాశ్రయం నుంచి బ్యాంకాక్, కౌలాలంపూర్‌లకు ఏప్రిల్ నుంచి నేరుగా విమాన సర్వీసులు నడవనున్నాయి. ఎయిర్ ఏసియా వెబ్‌సైట్‌లో ఈ మేరకు టికెట్ల విక్రయాలు ప్రారంభమయ్యాయి. విశాఖలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎపి విమాన ప్రయాణికుల సంఘం (ఎపిఎటిఎ) అధ్యక్షులు కుమార్రాజా, ఉపాధ్యక్షులు ఒ.నరేష్ కుమార్, డిఎస్.వర్మ ఆ వివరాలు వెల్లడించారు. ఈ మేరకు బ్యాంకాక్ విమానం ఏప్రిల్ 9న రాత్రి 11:50 గంటలకు విశాఖ నుంచి బయలుదేరి 2 గంటలా 45 నిమిషాల్లో అక్కడికి చేరుకుంటుంది. ప్రారంభ టికెట్ ధర రూ.7,999. కౌలాలంపూర్ విమానం ఏప్రిల్ 26న రాత్రి 7 గంటలకు అక్కడి నుంచి బయలుదేరి 4 గంటల వ్యవధిలో విశాఖ చేరుకుంటుంది. ప్రారంభ టికెట్ ధర రూ.4,999. ఈ రెండు విమానాల్లో ప్రయాణించేందుకు మే వరకు వీసా అవసరం లేదు. ఈ నెల 9 నుంచి విశాఖ - హైదరాబాద్ మధ్య ఎయిర్ ఇండియా మరో సర్వీసు నడపనుంది. మే లేదా జూన్‌లో నేరుగా దుబాయ్‌కు విమాన సర్వీసు ప్రారంభం కానుంది. విశాఖ విమానాశ్రయం ఇన్‌ఛార్జి డైరెక్టర్ రాజా రామన్ మాట్లాడుతూ మార్చి 31 నాటికి విమానాశ్రయం రన్ వే నవీకరణ పనులు పూర్తవుతాయని నౌకాదళ అధికారులు తెలిపారని, కావున ఏప్రిల్ నుంచి డీజీ యాత్ర సదుపాయం ప్రయాణికులకు అందుబాటులోకి రానుందని చెప్పారు. విమానాశ్రయంలో అదనంగా మరో 10 కౌంటర్లు ఏర్పాటు చేశామని తెలిపారు.

10న విశాఖలో ఎఐ క్లౌడ్ సమ్మిట్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : డీప్ టెక్ నైపుణ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 10న విశాఖపట్నంలోని విఎంఆర్‌డిఎ చిల్డ్రన్స్ ఎరీనాలో ఎఐ క్లౌడ్ సమ్మిట్ నిర్వహిస్తున్నామని సంస్థ వ్యవస్థాపక చైర్మన్ శ్రీధర్ కొసరాజు తెలిపారు. శుక్రవారం ఉదయం బీచ్ రోడ్డులోని అంబికా సి గ్రీన్ హోటల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతదేశమంతటా మిగతా 2లో..

పరిహారం చెల్లించే వరకూ పనులు చేపట్టొద్దు

వార్త 8లో..

అధికారులు, నాయకులు కుమ్మక్కై గిరిజనేతరులకు భూ పట్టాలు

వార్త 8లో..

విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై వినతులు

వార్త 8లో..

నా నుంచి ఎలాంటి ప్రతిపాదనా లేదు

అనకాపల్లి ఎంపీ సీటుకు పోటీపై కొణతాల

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

పార్టీల్లో పదవులు, అనకాపల్లి ఎంపీ సీటు సంపాదించి పోటీ చేయాలనే ప్రతిపాదన ఏదీ జనసేన అధిష్టానాన్ని అడగలేదని మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ తెలిపారు. గతంలో మంత్రిగా పనిచేసిన అనుభవం, ఈ ప్రాంత సమస్యలపై పోరాడిన సందర్భాన్ని, ప్రభుత్వ రంగ సంస్థలను నిలబెట్టుకునే కృషిలో తన భాగస్వామ్యాన్ని ప్రస్తావిస్తూ శుక్రవారం విశాఖలోని దసపల్లాలో ప్రింట్ మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా ఆయన మాట్లాడారు. ఎన్నో పోరాటాలతో సాధించుకున్న వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను నిలబెట్టుకోవడం, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి ప్యాకేజీ, విశాఖకు రైల్వేజోన్ సాధన, పోలవరం ప్రాజెక్టు తదితర అంశాల అజెండాయే తనకు ముఖ్యమని ఆయన అన్నారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను ఎట్టిపరిస్థితుల్లోనూ ప్రైవేటీకరణ కాకుండా కేంద్రంతో సరైన రీతిలో సంప్రదింపులు లేదా లాబీయింగ్ జరిపైనా నిలబెట్టుకోవాల్సి ఉందన్నారు. గతంలో స్టీల్‌ప్లాంట్‌కు నష్టాలొచ్చిన సందర్భంలో పివి.నరసింహారావు ప్రధానిగా ఉన్నప్పుడు తాను కాంగ్రెస్ తరపున రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహించి నాటి దేశ ఆర్థిక మంత్రి మన్మోహన్‌సింగ్ ద్వారా పరిష్కారానికి జరిపిన కృషిని వివరించారు. వామపక్షాలతో కలిసే అనేక ఉద్యమాల్లో భాగస్వామ్యం అయినట్లు తెలిపారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ఈ ప్రాంతం కల అని, ఎనిమిది లక్షల ఎకరాలకు సాగునీరందించి వలసలను నివారించడానికి ఎంతగానో తోడ్పడి.. ఉత్తరాంధ్ర ఆహారోత్పత్తుల వృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. కానీ పాలకుల నిర్లక్ష్యంగా పూర్తికావడం లేదన్నారు. రైల్వే జోన్ ఏర్పాటుకు కేంద్రం చెబుతున్న ఆటంకాలు సరైనవి కావని, జోన్ కార్యాలయం ప్రారంభించాలనుకుంటే ఇప్పుడున్న రైల్వే డిఆర్‌ఎం కార్యాలయాన్ని, అక్కడగల స్థలాలను ఉపయోగించుకోవచ్చని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధికి చేపట్టాల్సిన ప్రాజెక్టులపై కేంద్రంపై ఒత్తిడి తేలేకపోవడం విచారకరమన్నారు. ప్రభుత్వ పెద్దలు తమ మిగతా 2లో..

ఇగ్నో అడ్మిషన్లు ప్రారంభం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో)లో జనవరి 2024 విద్యా సంవత్సరానికిగానూ వివిధ దూరవిద్యా కోర్సులతో పాటు ఆన్‌లైన్ కోర్సులలో ప్రవేశాలకు ప్రకటన జారీ అయినట్టు వర్సిటీ ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ గోనిపాటి ధర్మారావు శుక్రవారం తెలిపారు. విశ్వ విద్యాలయం అందిస్తున్న అన్ని సర్టిఫికెట్, డిప్లొమా, పిజి డిప్లొమా, డిగ్రీ, అన్ని పీజీ కోర్సులలో ప్రవేశాలు ప్రారంభమయ్యాయని వెల్లడించారు. ఈ అడ్మిషన్లు https://ignouadmission.samarth.edu.in లింక్ ద్వారా పొందవచ్చునని తెలిపారు. అన్ని కోర్సులలో ప్రవేశాలకు గడువు తేదీ ఫిబ్రవరి 15 అని పేర్కొన్నారు. విశాఖపట్నం ప్రాంతీయ కేంద్రం పరిధిలోని 11 జిల్లాల్లో ఉన్న అధ్యయన కేంద్రాలన్నింటిలో ఈ విద్యా సంవత్సరానికిగానూ ప్రవేశాలు పొందే వీలుందన్నారు. ప్రవేశాలన్నీ ఆన్‌లైన్ విధానం ద్వారా అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఫీజులు కూడా ఆన్‌లైన్ ద్వారానే కట్టాల్సి ఉంటుందని చెప్పారు.

వార్డు శుభ్రతలో కీలకపాత్ర పోషించిన మున్సిపల్ కార్మికులతో జివిఎంసి కమిషనర్ తదితరులు

సేవా అవార్డుల్లో 52వ వార్డుకు ప్రథమ బహుమతి

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : జివిఎంసి పరిధిలోని స్వచ్ఛత ఎకో వైజాగ్ (సేవా) అవార్డుల్లో 52వ వార్డు పరిశుభ్రతా వార్డుగా ఎంపికై, ప్రథమ బహుమతి గెలుచుకుందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు. శుక్రవారం స్వచ్ఛత ఎకో వైజాగ్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం విఎంఆర్‌డిఎ చిల్డ్రన్ ఎరీనాలో జరగ్గా ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ, అదనపు కమిషనర్ కెఎస్.విశ్వనాథన్, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ విశాఖ నగరాన్ని పర్యావరణహిత నగరంగా తీర్చిదిద్దేందుకు వార్డుల మధ్య పోటీలు నిర్వహించామన్నారు. అందులో భాగంగానే సేవా అవార్డులను జివిఎంసి ప్రకటించిందని తెలిపారు. 98 వార్డుల్లో మొదటిసారిగా నిర్వహించిన సేవా అవార్డులలో 52వ వార్డు ప్రథమ స్థానంలో నిలిచి 20 లక్షల రూపాయలు, 91వ వార్డు ద్వితీయ స్థానంలో మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

క్రికెట్ జోష్

అనుమతించారు.

అలరించిన యశస్వి జైశ్వాల్

తొలి రోజు ఆటలో భారత్ ఆటగాడు యశస్వి జైశ్వాల్ అదరగొట్టాడు. 256 బంతుల్లో 17 ఫోర్లు, 5 సిక్సర్లతో ఆకట్టుకున్నాడు. ఆయన ఫోర్, సిక్స్ కొట్టినప్పుడల్లా అభిమానులు ఎగిరి గంతేశారు. పెద్దపెట్టున అరుస్తూ ఉత్సాహం నింపారు. తొలిరోజు ఆట ముగిసేసరికి భారత్ ఆరు వికెట్లు కోల్పోయి 336 పరుగులు చేసింది. ఇంగ్లండ్ బౌలర్లులో సోయబ్ బషీర్, అహ్మద్ చెరో రెండు వికెట్లు తీశారు.

మైదానం ఎంతో బాగుంది



అంతర్జాతీయ స్థాయికి ఏమాత్రమూ తీసిపోని విధంగా విశాఖనగరంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఎసిఎ – విడిసిఎ క్రికెట్ స్టేడియంలో వసతులు ఉన్నాయి. ఎసిఎ సిబ్బంది ప్రత్యేక గదిని ఏర్పాటు చేసినా ప్రేక్షకుల మధ్యలోనే కూర్చొని మ్యాచ్ చూడటం ఎంతో ఆనందంగా ఉంది. ఇండియాకు వచ్చిన తర్వాత ఉదయం నుంచి సాయంత్రం వరకు కూర్చొని మ్యాచ్ చూడటం ఇదే మొదటిసారి. క్రికెట్ అభిమానులు మ్యాచ్‌ను చూసేందుకు పెద్ద ఎత్తున వచ్చినా ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అందుకు తగ్గట్టు ఏర్పాట్లు చేయడం అభినందనీయం.

గరెత్ విన్ ఓవెన్, బ్రిటీష్ డిప్యూటీ హై కమిషనర్, ఏపి, తెలంగాణ

ఆహ్లాదకర వాతావరణం

స్టేడియం పరిసర ప్రాంతం ఆహ్లాదకరంగా ఉంది. స్టేడియంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌లో వివిధ రకాల వంటకాలను అందుబాటులో ఉంచారు.

దేవ్ క్లార్క్, ఇంగ్లండ్

ఫుడ్ కౌంటర్లలో రుచికరమైన ఆహారం

స్టేడియంలో ఫుడ్ కౌంటర్లు ఏర్పాటు చేయడం అభినందనీయం. ఎలాంటి అసౌకర్యానికీ గురికాకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. తాగునీరు ఎప్పటికప్పుడు అందించారు.

రమేష్, విశాఖపట్నం

ఉచిత ప్రవేశం అభినందనీయం

విద్యార్థులకు ఉచిత ప్రవేశం కల్పించడం అభినందనీయం. విద్యార్థులందరినీ స్టేడియంలోకి అనుమతించారు. భవిష్యత్తులోనూ ఇలాంటి నిర్ణయం తీసుకుంటే బాగుంటుంది.

నారాయణ, విద్యార్థి, విశాఖపట్నం

ట్రాఫిక్ ఇబ్బందులు తప్పాయి

స్టేడియం వద్ద పెద్ద ఎత్తున పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు తప్పాయి. గతంలో వాహనం పార్కింగ్ చేయాలంటే చాలా ఇబ్బంది పడేవాళ్లం. ప్రస్తుతం అలాంటి సమస్య ఏర్పడలేదు.

కుమార్, విద్యార్థి, భీమిలి

10న విశాఖలో ఎఐ క్లౌడ్ సమ్మిట్

ఉన్న ఎంఎన్‌సి కంపెనీలను, హైటెక్ కంపెనీలకు చెందిన నిపుణులను ఒకచోట చేర్చి తద్వారా రాబోయే రోజుల్లో అందుబాటులోకి రానున్న సాంకేతికతపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు. సమావేశంలో సమ్మిట్ నిర్వాహకులు ఆనంద్ కృష్ణన్, ప్రముఖ ఐటి నిపుణులు రవిచంద్ర పాల్గొన్నారు.

'ఎసిఎలో రూ.100 కోట్లు మాయం'

ప్రజాశక్తి – విశాఖ కలెక్టరేట్ : వైసిపి ఎంపీ విజయసాయిరెడ్డి దొంగల ముఠా కబ్జాలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఇరుక్కుపోయిందని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ ఆరోపించారు. శుక్రవారం నగరంలోని ఒక హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్‌కు చెందిన రూ.100 కోట్ల నిధులు 2023లో మాయం అయ్యాయన్నారు. విజయ్‌సాయి రెడ్డి ఆశీస్సులు, చెవిరెడ్డి భాస్కరరెడ్డి స్కెచ్‌తో గోపీనాథ్ రెడ్డి బృందం విశాఖలో రెచ్చిపోతోందని తెలిపారు. సమావేశంలో పార్టీ చోడవరం నియోజకవర్గం ఇన్‌ఛార్జి పివిఎస్ఎన్.రాజు, ఉత్తరాంధ్ర ప్రాంతీయ సమన్వయ కర్తలు నాగలక్ష్మి చౌదరి, కిరణ్ ప్రసాద్, త్రివేణి, మంత సుధ, రూప పాల్గొన్నారు.

ప్రమాదాల నియంత్రణకు సహకరించండి

ప్రజాశక్తి – ఎంవిపి.కాలనీ : వాహనదారులు రహదారి భద్రతపై దృష్టి పెట్టి ప్రమాదాల నివారణకు సహకరించాలని మోటారు వాహన తనిఖీ అధికారి ఎం.బుచ్చిరాజు కోరారు .రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా శుక్రవారం కొమ్మాదిలో శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కాలేజీలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దీనిలో ఆయనతో పాటు మోటార్ తనిఖీ అధికారులు గణేష్ రెడ్డి, శ్రీ చైతన్య కాలేజ్ సిబ్బంది, సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యలపై ఎపిటిఎఫ్ ధర్నా

ప్రజాశక్తి – విశాఖ కలెక్టరేట్ : మున్సిపల్ ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్ అమలు చేసి, పిఎఫ్ సమస్య పరిష్కరించాలని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మున్సిపల్, విద్యారంగ సమస్యలపై ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఎపిటిఎఫ్) ఆధ్వర్యంలో జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయులకు కూడా ఎపిపిఎస్ ఉద్యోగాలకు వయోపరిమితి సడలించాలన్నారు.

నా నుంచి ఎలాంటి ప్రతిపాదనా లేదు

(మొదటి పేజీ తరువాయి..) వ్యక్తిగత అజెండాలను పక్కనపెడితే రాష్ట్ర ప్రయోజనాలు నెరవేరతాయని, ఉత్తరాంధ్రకీ న్యాయం జరుగుతుందని అన్నారు. సమావేశంలో జనసేన అరకు పార్లమెంట్, అసెంబ్లీ ఇన్‌ఛార్జి వి.గంగులయ్య పాల్గొన్నారు.

సేవా అవార్డుల్లో 52వ వార్డుకు ప్రథమ బహుమతి

(మొదటి పేజీ తరువాయి..) నిలిచి 10 లక్షల రూపాయలు, 18వ వార్డు తృతీయ స్థానంలో నిలిచి 5 లక్షల రూపాయలు గెలుచుకున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆయా వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్లను, పారిశుధ్య కార్మికులను అభినందిస్తూ జ్ఞాపికలు అందజేశారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో : రామచంద్రపురం

O.S. No. 210/2021

Between:
పులగం నారాయణ రెడ్డి ...వాది
మరియు
1) ముదిలి రాజీవ్
2) మొహమ్మద్ గౌస్ మోహియుద్దీన్...ప్రతివాదులు

టు :
1వ ప్రతివాది : ముదిలి రాజీవ్, S/o. రాధాకృష్ణ, వయస్సు 36 సం॥లు, హిందూ, Leading Seamen UW-2, I.D. No. 136050F, Naval Base Head Quarters Eastern Naval Command Office, సింధియ క్యాంటిన్ దగ్గర, విశాఖపట్నం, విశాఖ జిల్లా, విశాఖపట్నం JCJC.
2వ ప్రతివాది : మొహమ్మద్ గౌస్ మోహియుద్దీన్, S/o. తాజుద్దీన్, వయస్సు 50 సం॥లు, ముస్లీం, Welder Grade - 1, PF No. 07319289, C&W Office, Mechanical Department, ECO Railway, New Coach Wing Complex, కంచరపాలెం, విశాఖపట్నం, విశాఖ జిల్లా, విశాఖపట్నం JCJC.

పై నెంబరు దావాలో శ్రీ కోర్టువారు మీకు ఎన్నిసార్లు సమన్లు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీ హాజరు నిమిత్తం **ది. 12-02-2024 తేదీన పై కోర్టు నందు ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయంగా గానీ, మీ ప్లీడరు గారి ద్వారా గానీ హాజరు అయ్యి తమ ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల శ్రీ కోర్టువారికి తెలియపరుచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియపరచడమైనది.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం)

కోటిపల్లి లోవరాజు, జి. మల్లేశ్వరరావు
రామచంద్రపురం **కె. సాయి కిరణ్ కుమార్,** అడ్వకేట్స్
ది.02-02-2024 రామచంద్రపురం. సెల్: 9848950994

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT ANAKAPALLE
E.A.No.104/2023 in E.A.334/2023 & E.A.No.261/2022 In E.P.No.29/2014 in O.S.No.142/2006

Between:
Sri Sri Bokam Ramalakshmi and Others . . . Petitioners/plaintiffs
And:
Bheesetti Krishna Appa Rao & 12 Others ...Respondents

NOTICE

To
R16: Vommi Saroja, W/o. late Vommi Madhusudhan Rao, Hindu, aged 60 years, residentof D.No.56-1-69, Kancharapalem, Visakhapatnam-8.
R17: Vommi Ramanarayana, S/o. late Vommi Madhusudhan Rao, Hindu, aged 40 years, resident of D. No.56-1-69, Kancharapalem, Visakhapatnam-8.
R18: Vommi Vishnu, S/o. late Vommi Madhusudhan Rao, Hindu, aged 30 years, resident of D.No.56-1-69, Kancharapalem, Visakhapatnam-8.

The above named petitioners filed the above E.A. 261/2022 to declaration as rightful and absolujte owners in the E.P.29/2014 schedule property for the decree passed by this Honourable Court in O.S.No. 142/2006 and To declare that the Decree obtained in O.S.142/2006 is annulled and void and to declare the sale agreement Dt 12-02-1989 is not enforceable and void under law.

The above named petitioners also filed two separate application Under Sec-5 of limitation act for adding of L.R's of Vommi Madhusudhana Rao i.e. R16 to 18, and the honourble court was pleased to order issuance of notice to you all by way of substituted service of summons as you all have intentionally avoided service of notice. You all are hereby summoned/notices to appear before the above mentioned court on **dt: 12-02- 2024 at 10.30 A.M**. in person or through an advocate in the above mentioned E.A.s no.104/2023 & in E.A.Nos.334/2023 in E.A 261/2022 & or else the matter will be heard and determined in your absence.

G.MUTYALA NAIDU, Advocate,
Anakapalli, 7075177711

IN THE HONOURABLE COURT SENIOR CIVIL JUDGE AT ANAKAPALLE
E.A.No.106/2023 & in E.A.334/2023 E.A.No.261/2022 in E.P.No.29/2014 in O.S.No.142/2006

Between:
Sri Sri Bokam Ramalakshmi and Others . . . Petitioners/plaintiffs
And:
Bheesetti Krishna Appa Rao & 12 Others ...Respondents

NOTICE

R16: Vommi Saroja, W/o. late Vommi Madhusudhan Rao, Hindu, aged 60 years, residentof D.No.56-1-69, Kancharapalen Visakhapatnam-8
R17: Vommi Ramanarayana, S/o, late Vommi Madhusudhan Rao, Hindu, aged 40 years, resident of D.No.56-1-69, Kancharapalem, Visakhapatnam-8.
R18: Vommi Vishnu, S/o. late Vommi Madhusudhan Rao, Hindu, aged 30 years, resident of D.No.56-1-69, Kancharapalem, Visakhapatnam-8.

The above named petitioners filed the above E.A. 261/2022 to declaration as rightful and absolujte owners in the E.P.29/2014 schedule property for the decree passed by this Honourable Court in O.S.No. 142/2006 and To declare that the Decree obtained in O.S.142/2006 is annulled and void and to declare the sale agreement Dt 12-02-1989 is not enforceable and void under law.

The above named petitioners also filed two Responchaly separate application Under 022 R4 for adding of proposed Respondent L.R's of Vommi Madhusudhana Rao i.e. R16 to 18, and the honourble court was pleased to order issuance of notice to you all by way of substituted service of summons as you all have intentionally avoided service of notice. You all are hereby summoned/notices to appear before the above mentioned court on **dt: 12-02- 2024 at 10.30 A.M**. in person or through an advocate in the above mentioned E.A.s no.106/2023 & in E.A.Nos. 334/2023 in E.A 261/2022 & or else the matter will be heard and determined in your absence.

G.MUTYALA NAIDU, Advocate,
Anakapalli, 7075177711

IN THE HONOURABLE SENIOR CIVIL JUDGE AT ANAKAPALLE
E.A.No. 108/2023 & 3 in E.A.335/2023 E.A.No.262/2022 in E.P.No.29/2014 in O.S.No. 142/2006

Between:
Sri Sri Pothamsetty Rama Seshu Kumar and Others ...Petitioners/plaintiffs
And:
Bheesetti Krishna Appa Rao & 12 Others ...Respondents

NOTICE

To
R16: Vommi Saroja, W/o. late Vommi Madhusudhan Rao, Hindu, aged 60 years, residentof D.No.56-1-69, Kancharapalem, Visakhapatnam-8.
R17: Vommi Ramanarayana, S/o. late Vommi Madhusudhan Rao, Hindu, aged 40 years, resident of D. No.56-1-69, Kancharapalem, Visakhapatnam-8.
R18: Vommi Vishnu, S/o. late Vommi Madhusudhan Rao, Hindu, aged 30 years, resident of D.No.56-1-69, Kancharapalem, Visakhapatnam-8.

The above named petitioners filed the above E.A. 262/2022 to declaration as rightful and absolujte owners in the E.P.29/2014 schedule property for the decree passed by this Honourable Court in O.S.No. 142/2006 and To declare that the Decree obtained in O.S.142/2006 is annulled and void and to declare the sale agreement Dt 12-02-1989 is not enforceable and void under law.

The above named petitioners also filed two separate application Under Sec-5 of limitation act for adding of L.R's of Vommi Madhusudhana Rao i.e. R16 to 18, and the honourble court was pleased to order issuance of notice to you all by way of substituted service of summons as you all have intentionally avoided service of notice. You all are hereby summoned/notices to appear before the above mentioned court on **dt: 12-02- 2024 at 10.30 A.M**. in person or through an advocate in the above mentioned E.A.s no.108/2023 & in E.A.Nos.335/2023 in e.a 262/2022 & or else the matter will be heard and determined in your absence.

R.RAMARAO, Advocate,
Anakapalli. Cell : 9290975436

IN THE HONOURABLE COURT SENIOR CIVIL JUDGE AT ANAKAPALLE
E.A.No. 109/2023 in E.A.335/2023 & at E.A.No.262/2022 In E.P.No.29/2014 in O.S.No. 142/2006

Between:
Sri Sri Pothamsetty Rama Seshu Kumar and Others ...Petitioners/plaintiffs
And:
Bheesetti Krishna Appa Rao & 12 Others ...Respondents

NOTICE

To
R16: Vommi Saroja, W/o. late Vommi Madhusudhan Rao, Hindu, aged 60 years, residentof D.No.56-1-69, Kancharapalem, Visakhapatnam-8.9
R17: Vommi Ramanarayana, S/o. late Vommi Madhusudhan Rao, Hindu, aged 40 years, resident of D.No.56-1-69, Kancharapalem, Visakhapatnam-8.
R18: Vommi Vishnu, S/o, late Vommi Madhusudhan Rao, Hindu, aged 30 years, resident of D.No.56-1-69, Kancharapalem, Visakhapatnam-8.

The above named petitioners filed the above E.A. 262/2022 to declaration as rightful and absolujte owners in the E.P.261/2022 schedule property for the decree passed by this Honourable Court in O.S.No. 142/2006 and To declare that the Decree obtained in O.S.142/2006 is annulled and void and to declare the sale agreement Dt 12-02-1989 is not enforceable and void under law.

The above named petitioners also filed two separate application Under Sec 5 of imitation act for adding of L.R's of Vommi Madhusudhana Rao i.e. R16 to 18, and the honourble court was pleased to order issuance of notice to you all by way of substituted service of summons as you all have intentionally avoided service of notice. You all are hereby summoned/notices to appear before the above mentioned court on **dt: 12-02- 2024 at 10.30 A.M.** in person or through an advocate in the above mentioned E.A.s no.109/2023 & in E.A.Nos.335/2023 in E.A 262/2022 & or else the matter will be heard and determined in your absence.

R.RAMARAO, Advocate,
Anakapalli. Cell : 9290975436

IN THE HONOURABLE COURT SENIOR CIVIL JUDGE AT ANAKAPALLE
E.A.No. 110/2023 in E.A.335/2023 & at E.A.No.262/2022 in E.P.No.29/2014 in O.S.No. 142/2006

Between:
Sri Sri Pothamsetty Rama Seshu Kumar and Others . . . Petitioners / Plaintiffs
And:
Bheesetti Krishna Appa Rao & 12 Others ...Respondents

NOTICE

To
R16: Vommi Saroja, W/o. late Vommi Madhusudhan Rao, Hindu, aged 60 years, residentof D.No.56-1-69, Kancharapalem, Visakhapatnam-8.9
R17: Vommi Ramanarayana, S/o. late Vommi Madhusudhan Rao, Hindu, aged 40 years, resident of D.No.56-1-69, Kancharapalem, Visakhapatnam-8.
R18: Vommi Vishnu, S/o, late Vommi Madhusudhan Rao, Hindu, aged 30 years, resident of D.No.56-1-69, Kancharapalem, Visakhapatnam-8.

The above named petitioners filed the above E.A. 262/2022 to declaration as rightful and absolujte owners in the E.P.29/2014 schedule property for the decree passed by this Honourable Court in O.S.No. 142/2006 and To declare that the Decree obtained in O.S.142/2006 is annulled and void and to declare the sale agreement Dt 12-02-1989 is not enforceable and void under law.

The above named petitioners also filed two separate application Under Sec 5 of imitation act for adding of L.R's of Vommi Madhusudhana Rao i.e. R16 to 18, and the honourble court was pleased to order issuance of notice to you all by way of substituted service of summons as you all have intentionally avoided service of notice. You all are hereby summoned/notices to appear before the above mentioned court on **dt: 12-02- 2024 at 10.30 A.M.** in person or through an advocate in the above mentioned E.A.s no.110/2023 & in E.A.Nos.335/2023 in E.A. 262/2022 & or else the matter will be heard and determined in your absence.

R.RAMARAO, Advocate,
Anakapalli. Cell : 9290975436

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT ANAKAPALLE
E.A.No.100/2023 in E.A.No.333/2023 in E.A.No.260/2022 in E.P.No.29/2014 in O.S.No.142/2006

Between:
Sri Sri Sri Raghavendra Swamy Colony Sankshema Sangham Rep., by its Authorised members Pinninti Ramakrishna Rao and Gandi Kanaka Raju & 152 Others …Petitioners/3rd parties
And:
Bheesetti Krishna Appa Rao & 12 Others …Respondents

NOTICE

To
R16: Vommi Saroja, W/o. late Vommi Madhusudhan Rao, resident of D.No.56-1-69, Kancharapalem, Visakhapatnam-008
R17: Vommi Ramanarayana, S/o. late Vommi Madhusudhan Rao, resident of - Rest do-
R18: Vommi Vishnu, S/o. late Vommi Madhusudhan Rao, resident of - Rest do-

The above named petitioners filed the above E.A. 260/2022 to declaration as rightful and absolujte owners in the E.P.29/2014 schedule property for the decree passed by this Honourable Court in O.S.No. 142/2006 and To declare that the Decree obtained in O.S.142/2006 is annulled and void and to declare the sale agreement Dt 12-02-1989 is not enforceable and void under law.

The above named petitioners filed an application under Sec-5 of Limitation Act for adding of L.R.'s of Vommi Madhusudhana Rao, i.e., R16 to R18, and the Honourable Court was pleased to order issuance of notice to you all by way of substituted service of summons as you all have intentionally avoided service of notice. You all are hereby summoned to appear before the above mentioned court on **dt: 12-02-2024 at 10.30 A.M**. in person or through an advocate in the above mentioned E.A.s & E.A.Nos.260/2022, 333/2023 & or else the matter will be heard and determined in your absence.

P.SUBBA REDDY, Advocates,
Visakhapatnam. Cell : 7386239666

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT ANAKAPALLE
E.A.No.101/2023 in E.A.No.333/2023 in E.A.No.260/2022 in E.P.No.29/2014 in O.S.No.142/2006

Between:
Sri Sri Sri Raghavendra Swamy Colony Sankshema Sangham Rep., by its Authorised members Pinninti Ramakrishna Rao and Gandi Kanaka Raju & 152 Others …Petitioners/3rd parties
And:
Bheesetti Krishna Appa Rao & 12 Others …Respondents

NOTICE

To
R16: Vommi Saroja, W/o. late Vommi Madhusudhan Rao, resident of D.No.56-1-69, Kancharapalem, Visakhapatnam-008
R17: Vommi Ramanarayana, S/o. late Vommi Madhusudhan Rao, resident of - Rest do-
R18: Vommi Vishnu, S/o. late Vommi Madhusudhan Rao, resident of - Rest do-

The above named petitioners filed the above E.A. 260/2022 to declaration as rightful and absolujte owners in the E.P.29/2014 schedule property for the decree passed by this Honourable Court in O.S.No. 142/2006 and To declare that the Decree obtained in O.S.142/2006 is annulled and void and to declare the sale agreement Dt 12-02-1989 is not enforceable and void under law.

The above named petitioners filed an application for abatement and for adding of L.R.'s of Vommi Madhusudhana Rao, i.e., R16 to R18, and the Honourable Court was pleased to order issuance of notice to you all by way of substituted service of summons as you all have intentionally avoided service of notice. You all are hereby summoned to appear before the above mentioned court on **dt: 12-02-2024 at 10.30 A.M**. in person or through an advocate in the above mentioned E.A.s & E.A.Nos.260/2022, 333/2023 & or else the matter will be heard and determined in your absence.

P.SUBBA REDDY, Advocates,
Visakhapatnam. Cell : 7386239666

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT ANAKAPALLE
E.A.No.102/2023 in E.A.No.333/2023 in E.A.No.260/2022 in E.P.No.29/2014 in O.S.No.142/2006

Between:
Sri Sri Sri Raghavendra Swamy Colony Sankshema Sangham Rep., by its Authorised members Pinninti Ramakrishna Rao and Gandi Kanaka Raju & 152 Others …Petitioners/3rd parties
And:
Bheesetti Krishna Appa Rao & 12 Others …Respondents

NOTICE

To
R16: Vommi Saroja, W/o. late Vommi Madhusudhan Rao, resident of D.No.56-1-69, Kancharapalem, Visakhapatnam-008
R17: Vommi Ramanarayana, S/o. late Vommi Madhusudhan Rao, resident of - Rest do-
R18: Vommi Vishnu, S/o. late Vommi Madhusudhan Rao, resident of - Rest do-

The above named petitioners filed the above E.A. 260/2022 to declaration as rightful and absolujte owners in the E.P.29/2014 schedule property for the decree passed by this Honourable Court in O.S.No. 142/2006 and To declare that the Decree obtained in O.S.142/2006 is annulled and void and to declare the sale agreement Dt 12-02-1989 is not enforceable and void under law.

The above named petitioners filed an application for adding of L.R.'s of Vommi Madhusudhana Rao, i.e., R16 to R18 and the Honourable Court was pleased to order issuance of notice to you all by way of substituted service of summons as you all have intentionally avoided service of notice. You all are hereby summoned to appear before the above mentioned court on **dt:12-02-2024 at 10.30 A.M.** in person or through an advocate in the above mentioned E.A.s & E.A.Nos.260/2022, 333/2023 & or else the matter will be heard and determined in your absence.

P.SUBBA REDDY Advocates,
Visakhapatnam. Cell : 7386239666

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT ANAKAPALLE
E.A.No.105/2023 E.A.334/2023 AT E.A.No.261/2022 in E.P.No.29/2014 in O.S.No. 142/2006

Between:
Sri Sri Bokam Ramalakshmi and Others . . . Petitioners/plaintiffs
And:
Bheesetti Krishna Appa Rao & 12 Others ...Respondents

NOTICE

To
R16: Vommi Saroja, W/o. late Vommi Madhusudhan Rao, Hindu, aged 60 years, residentof D.No.56-1-69, Kancharapalem, Visakhapatnam-8
R17: Vommi Ramanarayana, S/o. late Vommi Madhusudhan Rao, Hindu, aged 40 years, resident of D.No.56-1-69, Kancharapalem, Visakhapatnam-8.
R18: Vommi Vishnu, S/o, late Vommi Madhusudhan Rao, Hindu, aged 30 years, resident of D.No.56-1-69, Kancharapalem, Visakhapatnam-8.

The above named petitioners filed the above E.A. 261/2022 to declaration as rightful and absolujte owners in the E.P.29/2014 schedule property for the decree passed by this Honourable Court in O.S.No. 142/2006 and To declare that the Decree obtained in O.S.142/2006 is annulled and void and to declare the sale agreement Dt 12-02-1989 is not enforceable and void under law.

The above named petitioners also filed two separate application Under Sec-5 of mitation act for adding of L.R's of Vommi Madhusudhana Rao i.e. R16 to 18, and the honourble court was pleased to order issuance of notice to you all by way of substituted service of summons as you all have intentionally avoided service of notice. You all are hereby summoned/notices to appear before the above mentioned court on **dt: 12-02- 2024 at 10.30 A.M.** in person or through an advocate in the above mentioned E.A.s no.105/2023 & in E.A.Nos.334/2023 in e a 261/2022 & or else the matter will be heard and determined in your absence.

G.MUTYALA NAIDU, Advocate,
Anakapalli, 7075177711

పట్టణీకరణతో చిత్తడి నేలలు మాయం

మాట్లాడుతున్న డైట్ ప్రిన్సిపల్ సుధాకర్

ప్రజాశక్తి -భీమునిపట్నం : పట్టణీకరణతో చిత్తడి నేలలు అంతరించిపోతున్నాయని స్థానిక ప్రభుత్వ డైట్ ప్రిన్సిపల్ ఎల్ సుధాకర్ అవేదన వ్యక్తం జేశారు. శుక్రవారం స్థానిక డైట్‌లో 'ప్రపంచ చిత్తడి నేలల పరిరక్షణ దినోత్సవం' సందర్భంగా నిర్వహించిన సదస్సులో మాట్లాడుతూ, చిత్తడి నేలలను పర్యావరణ నేస్తాలుగా అభివర్ణించారు. సముద్ర, నదీ పరివాహక ప్రాంతాల్లో ఉన్న సరస్సులు, చెరువులే చిత్తడి నేలలని, వరదలు, తుఫానులు సమయంలో వాటి ఉధృతిని తగ్గించే సామర్థ్యం చిత్తడి నేలలు కలిగి ఉంటాయని వివరించారు. పట్టణీకరణ ప్రభావంతో చిత్తడి నేలలను ప్లాస్టిక్ తదితర వ్యర్థాలతో కలుషితం చేయడం, మట్టితో కప్పేసి భవనాలు నిర్మించడం తదితర కారణాల వల్ల ఇవి క్రమేణా అంతరించి పోతున్నాయన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు మాధవి, మహాలక్ష్మి, పి హరిణి పాల్గొన్నారు

'గీతం'లో ముగిసిన అంతర్జాతీయ సదస్సు

ప్రజాశక్తి -మధురవాడ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, స్కూల్ ఆఫ్ ఫార్మశీ ఆధ్వర్యంలో 'ఆరోగ్య రక్షణ పరిశోధనలకు అవకాశాలు -సవాళ్లు' అనే అంశంపై రెండురోజుల పాటు జరిగిన అంతర్జాతీయ సదస్సు శుక్రవారం ముగిసింది. దేశ, విదేశాల నుంచి శాస్త్రవేత్తలు, పరిశోధకులు పాల్గొని, ఔషధ రంగంలో వస్తున్న మార్పులపై చర్చించారు. కేన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులపై జరుగుతున్న పరిశోధనలను వివరించారు.

అమెరికాలోని వాషింగ్టన్ విశ్వవిద్యాలయం ఫార్మాస్యూటిక్స్ విభాగం డీన్ ప్రొఫెసర్ జయంత పాణ్యం మాట్లాడుతూ కేన్సర్ చికిత్సకు సాధారణ మందుల కంటే వ్యాధి నిరోధకశక్తిని ప్రేరేపించే వ్యాక్సిన్లు సమర్థవంతంగా పనిచేస్తాయన్నారు. ఈ దిశగా తమ ప్రయోగశాలలో జరుగుతున్న అధ్యయనాలను వివరించారు. ఈజిప్టు కైరోలోని షామ్స్ విశ్వవిద్యాలయం ఇండస్ట్రియల్ ఫార్మశీ ప్రొఫెసర్ మహనాజర్ మాట్లాడుతూ, సోరియాసిస్, చర్మ కేన్సర్ నివారణలో నానో ఔషధాలు మంచి ఫలితాలనిస్తున్నాయన్నారు. లుసియానా స్టేట్ విశ్వవిద్యాలయం, స్కూల్ ఆఫ్ వెటర్నరీ మెడిసిన్ పరిశోధకుడు ప్రొఫెసర్ సీతారామ జోయిస్ మాట్లాడుతూ ఊపిరితిత్తుల కేన్సర్ బారిన పడి మరణిస్తున్న వారి సంఖ్య అధికంగా ఉందని , దీని చికిత్సకు జరుపుతున్న పరిశోధనలు ఆశాజనకంగా ఉన్నాయన్నారు.

బ్రెజిల్ చెందిన ఫెడరల్ యూనివర్సిటీ ఆఫ్ ఎబిసి, నానో మెడిసిన్ నిపుణుడు ప్రొఫెసర్ ఆర్.క్యాస్ట్రో మాట్లాడుతూ ఔషధ ఉత్పాధన రంగంలో బ్యాక్టీరియల్ సెల్యులోజ్ వినియోగంపై వివరించారు. మలేషియాలోని యూనివర్సిటీ టెక్నాలజీ మారా విద్యాలయం బయోమెడికల్ నిపుణుడు ప్రొఫెసర్ వాంగ్టన్ వుయ్ మాట్లాడుతూ రోగి లక్షణాలను విశ్లేషించి, దానికి తగ్గట్టుగా ఔషధాలను డిజైన్ చేసే పద్ధతులపూ తమ ప్రయోగశాలను అధ్యయనం చేస్తోందన్నారు. సదస్సులో ఒడిశా, పశ్చిమ బెంగాల్, కర్ణాటక, తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన పరిశోధకులు వివిధ అంశాలపై అధ్యయనాలను వివరించారు.

గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి. గుణశేఖరన్, స్కూల్ ఆఫ్ ఫార్మశీ డీన్ ప్రొఫెసర్ జగత్తరణ్ దాస్ అధ్యక్షత వహించిన సదస్సులో గీతం స్కూల్ ఆఫ్ ఫార్మశీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.రాజా, ప్రొఫెసర్ జి. శివకుమార్, సదస్సు కన్వీనర్ డాక్టర్ పార్థరాయ్, కో-కన్వీనర్ డాక్టర్ పి.నరేష్ పాల్గొన్నారు. సదస్సులో అత్యుత్తమ సైంటిఫిక్ పోస్టర్లను ప్రచురించిన యువ పరిశోధకులకు గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ అవార్డులను అందజేశారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో కారు డ్రైవర్ దుర్మరణం

ప్రజాశక్తి- ఆరిలోవ : ఆరిలోవ స్టేషన్ పరిధి సాగర్‌నగర్ బీచ్ రోడ్డు సీతకొండ మలుపు వద్ద రోడ్డు ప్రమాదంలో కారు డ్రైవర్ మృత్యువాత పడిన విషాద ఘటన చోటుచేసుకుంది. మరో ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. దీనికి సంబంధించి ద్వారకా ట్రాఫిక్ సిఐ ప్రసాద్ తెలిపిన వివరాలివి. శుక్రవారం ఉదయం.5.40గంటల ప్రాంతంలో నలుగురు యువకులు సీతకొండ వద్ద బీచ్ రోడ్డులో విశాఖ వేలీ రోడ్డు వైపు షిఫ్ట్ డిజైర్ కారులో వెళ్తున్నారు. అతివేగంగా వెళ్తు కారు మలుపు తిప్పే క్రమంలో అదుపు తప్పి సెంటర్ డివైడర్‌ను, విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. ఈ ఘటనలో కారు డ్రైవర్ జీరు పూర్ణారెడ్డి (23)కి తలకుబలమైన గాయాలు కావడంతో ఘటనా స్థలంలో మృతి చెందాడు.

ఈ ప్రమాదంలో బోరా వంశీరెడ్డి అనే యువకుడి చేయి విరిగిపోగా, నీలపు సాయి ముక్కుకు తీవ్రగాయమైంది. క్షతగాత్రులను వైద్యానికి కెజిహెచ్‌కు తరలించినట్లు సిఐ ప్రసాద్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించారు. దొండపర్తిలోని మృతుని కుటుంబ సభ్యులకు సమాచారం అందించామని, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. రోడ్డు మలుపుల్లో అతివేగంతో ప్రయాణం వల్ల ఇటువంటి ప్రమాదాలు జరిగే అస్కారముందని, వాహనదారులు తగు జాగ్రత్తలుతీసుకోవాలని సూచించారు.

IN THE HON'BLE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM E.P.162/2021 in O.S.263/2018

Between:
Pasupuleti Venkateswara Rao ...D.Hr/Plaintiff
And:
Pollipilli Chinna & Another ...J.Drs/Defendants
NOTICE Under Order 21 Rule 64 of CPC
To,
J.Dr No.1: Pollipilli Chinna, S/o. late Yerrayya, Hindu, aged about 42 years, R/at. D.No.48-3-22, Chakaligedda, Ward No.15, Block No.1, Flat No. G-6, Dwarakanagar, 6th lane, Visakhapatnam.
J.Dr No.2: Pollipilli Venkata Lakshmi W/o. Chinna,Hindu, aged about 36 years, Rest-do-
Please take notice that the above named D.Hr/plaintiff filed the above E.P.162/2021 under Order 21 Rule 64 of CPC and the matter stands posted to **26-02-2024** for your appearance. Therefore, you are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **26-02-2024** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, ex-parte as per law.
(By Order of the Hon'ble Court)
V.D.V.N. MURTY, Advocate
Opp. District Court, Visakhapatnam

IN THE HONOURABLE COURT OF THE VI ADDL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM I.A.356/2023 O.S. 229/2023

Between
Sri Manthena Suryanarayana Raju ...Petitioner/Plaintiff
And:
Sri Bora Appa Rao and others . . . Respondents/Defendants
NOTICE
7th Respondant:
Kum Bora Vindhya, D/o, Narisamma, Hindu, aged 19 years, Resident of Door No.1-174, Bhuvaneswari Colony, Sagar Nagar, Visakhapatnam.
Please take notice that the above named Petitioner/plaintiff instituted the above Petition for permanent injunction against you and other reliefs costs etc..you are hereby summoned to appear in the above court in person or through a pleader duly instructed and the matter stands posted to **26- 02-2024 at 10.30 AM** for your appearance. In default of your appearance on that day the suit will be heard and determined in your absence basing on the material available in the court.
ALAJANGI RAM MOHAN
ADVOCATE
D.No. 11-158, Main Road
Gopalapatnam, Visakhapatnam
Cell 9440119620

IN THE HONOURABLE COURT OF THE VI ADDL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM O.S. 229/2023

Between
Sri Manthena Suryanarayana Raju . . . Plaintiff
And:
Sri Bora Appa Rao and others . . . Defendants
NOTICE
7th Defendant:
Kum Bora Vindhya, D/o, Narisamma, Hindu, aged 19 years, Resident of Door No.1-174, Bhuvaneswari Colony, Sagar Nagar, Visakhapatnam.
Please take notice that the above named plaintiffs instituted the above suit against you for Declaration and other reliefs costs etc..you are hereby summoned to appear in the above court in person or through a pleader duly instructed and the matter stands posted to **26-02-2024 at 10.30 AM** for your appearance, in default of your appearance on that day the suit will be heard and determined in your absence basing on the material available in the court.
ALAJANGI RAM MOHAN
ADVOCATE
D.No. 11-158, Main Road
Gopalapatnam, Visakhapatnam
Cell 9440119620

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT: BHEEMUNIPATNAM O.S.141/2022

Between:
Marada Narasan Naidu alias M.N. Naidu & 6 others ...Plaintiffs
And:
M/s.Ganesh Township Private Limited Rep. by its Managing Director E. Radhika ...Defendant
SUMMONS
To,
The Defendant:
M/s.Ganesh Township Private Limited Rep. by its Managing Director E.Radhika, W/o.Late Kameswara Rao, D.No.49-8-16/1, Flat No.102, Akkayyapalem, Visakhapatnam.
Whereas the Plaintiffs herein filed the above suit against you (Defendant) for specific performance of registered Agreement of sale coupled with General Power of Attorney dated 21-04-2006 executed by you in favour of late Marada Bharathi by directing you to execute a Registered sale deed in favour of the plaintiffs. The matter stands posted to **27-03-2024** for your appearance in the above Court. You are therefore called upon to appear before the Court on **27-03-2024** at **10:30 A.M.,** either in person or through an Advocate, failing which the matter will be decided in your absence.
(M. RAMDAS), Advocate
47-11-13, Dwarakanagar, Visakhapatnam-16

IN THE HON'BLE COURT OF THE I ADDL. SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM E.P.18/2021 in O.S.461/2018

Between:
Sri Kamina Govindu ... D.Hr
And:
Smt. Ballanki Lakshmi ... J.Dr
NOTICE UNDER ORDER 21 RULE 64 OF C.P.C.
To, **The Judgment Debtor:**
Smt. Ballanki Lakshmi, W/o. Late Kanakeswara Rao, Hindu, aged 40 years, R/at. D.No.50-73-3/1, Kanakammavari Street, Seethammapeta, Visakhapatnam-16
Please take notice that the above named D.Hr filed the above E.P against you for recovery of decretal amount of Rs.6,75,619/- with subsequent interest and costs under Order 21 Rule 64 of C.P.C. You are hereby Order Rule 64 notice to you to appear in the above Court in person or through a Pleader duly instructed, and the matter stands posted to **21-02-2024** at **10:30 A.M.**for your appearance, in default of your appearance on that day the E.P. will be heard and determined in your absence ex parte as per law.
A.V.V.E. RADHA KRISHNA & P.V.S.A. MURTHY
Advocates, Visakhapatnam.
Cell:9866241669.

IN THE HON'BLE COURT OF THE SENIOR CIVIL JUDGE AT: CHODAVARAM E.A.1/2022 in E.P. 31/2016 in O.S.97/2015

Between:
Sabbavarapu Kanaka Rao ...D.Hr/Plaintiff
And:
Raaga Avenues and Ventures Pvt. Ltd., Rep. by its Director Sri Gajjala Chandra Sekhar & others ...J.Drs/Defendants
NOTICE
To,
JDR No.1:Raaga Avenues and Ventures Pvt. Ltd., Rep. by its Director Sri Gajjala Chandra Sekhar, S/o. Yadagiri, R/at. D.No.50-80-3, Krishna Enclave, Rajendra Nagar, Visakhapatnam Dist.
JDR No.2:Sri Gajjala Chandra Sekhar, S/o. Yadagiri, R/at. D.No.50-80-3, Krishna Enclave, Rajendra Nagar, Visakhapatnam Dist.
Please take notice that the above named D.Hr/Plaintiff filed the above E.A.1/2022 in E.P. 31/2016 in O.S.97/2015 against both of you for specific performance of the agreement and the suit was decreed in E.A.1/2022 this Hon'ble Court was pleased to order notice to the J.Drs/Defendants and the matter stands posted to **19-02-2024** for your appearance. On that day both of you are personally or through your authorized representative or through your Advocate should appear before the above Court on**19-02-2024** at **10:30 A.M.**, failing which both of you will be set exparte and the matter will be decided in your absence in the Court of law.
K. SAILESH PRASAD, S.RAJESH BABU & B.DEMUDU NAIDU, Advocates
Visakhapatnam. Cell: 9848192241.

అనంత పద్మనాభుని సన్నిధిలో / అభివృద్ధి పనులకు శంకుస్థాపన

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి

ప్రజాశక్తి -పద్మనాభం: పద్మనాభంలో రూ.5.60కోట్లతో అనంతపద్మనాభ స్వామి దేవాలయ పునర్నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులకు శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు శంకుస్థాపన చేశారు. కొండపైన పద్మనాభుని ఆలయం వద్ద రూ.60లక్షల సిజిఎఫ్ నిధులతో పిడుగులు పడి ధ్వంసమైన అర్థమండపం, ముఖ మండపంతోపాటు విమాన గోపురం పునర్నిర్మాణ పనులు చేపట్టనున్నారు. అలాగే రూ.5కోట్లతో ఘాట్‌రోడ్డును అభివృద్ధి చేయనున్నారు. ఆలయ అభివృద్ధి పనులను కొండపైన పద్మనాభుని సన్నిధిలో శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ముత్తంశెట్టి,ఈ సందర్భంగా స్వామిని దర్శించుకుని, ప్రత్యేకపూజలు చేశారు. వారం రోజుల్లో పనులు ప్రారంభమై, కొనసాగుతాయని ఎమ్మెల్యే వెల్లడించారు. కార్యక్రమంలో వైసిపి నేతలు మామిడి శివ, బి సన్యాసినాయుడు, ఎస్ ఆదిబాబు జివివికె వర్మ, రమణ రాజు, గోవింద పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ

పద్మనాభం : నిరుపేదల ఆరోగ్యానికి భరోసానిస్తూ వైసిపి ప్రభుత్వం వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తోందని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం పద్మనాభం పంచాయతీ కేంద్రంలో రచ్చబండ భవనంలో లబ్ధిదారులకు ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేశారు. స్థానిక ఎంపిపి రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తంశెట్టి మాట్లాడుతూ, మండలంలోని. 22 పంచాయతీల్లో 15,837 ఆరోగ్యశ్రీ కార్డులు మంజూరుకాగా, మొదటి విడతలో 8465 కార్డులు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యసాయం పరిమితిని ప్రభుత్వం రూ.ఐదు లక్షల నుంచి రూ.25 లక్షలకు పెంచిందని, దీన్ని అవసరమైన వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి సంక్షేమాన్ని అమలు చేస్తున్న జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని, భీమిలి నియోజకవర్గంలో తనను ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ ఎస్ గిరిబాబు, వైసిపి మండల పార్టీ అధ్యక్షులు కె.లక్ష్మణరావు, ఎంపిడిఒ శైలజ, సర్పంచ్ టి పాప పాల్గొన్నారు.

తైక్వాండో పోటీల్లో భువనేశ్వరికి కాంస్యం

భువనేశ్వరిని అభినందిస్తున్న ప్రిన్సిపల్

ప్రజాశక్తి- తగరపువలస : వైఎస్ఆర్ హెల్త్ యూనివర్శిటీ ఆధ్వర్యాన జగదీష్ ప్రసాద్ జబర్మాల్ టి బెర్వాలా యూనివర్శిటీలో జరిగిన ఆలిండియా ఇంటర్ యూనివర్శిటీ తైక్వాండో పోటీల్లో స్థానిక సంగివలస, అనిల్ నీరుకొండ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ విద్యార్థిని భువనేశ్వరి బ్రాంజ్ మెడల్ సాధించినట్లు కళాశాల డీన్ డాక్టర్ పివి సుధాకర్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం కళాశాలలో భువనేశ్వరిని అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వంశీకృష్ణారెడ్డి, వైస్‌ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీధర్‌రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శివ ప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్ గున్నాజీ పాల్గొన్నారు

ఖాళీ పోస్టులన్నీ భర్తీ చేయాలి

ప్రజాశక్తి -భీమునిపట్నం : రాష్ట్రంలో 25 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉంటే, కేవలం 6,100 పోస్టుల భర్తీకి మంత్రిమండలి ఆమోదించడం సరికాదని, ప్రభుత్వం వెంటనే స్పందించి పోస్టుల సంఖ్యను పెంచి ఖాళీలన్నీ భర్తీచేయాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాలుగేళ్లుగా నిరుద్యోగులను ఊరిస్తూ, ఇపుడు ఎన్నికలకు కేవలం కొద్దిరోజుల ముందు 6,100 పోస్టులను మాత్రమే భర్తీ చేస్తామనడం నిరుద్యోగులను మోసగించడమేనన్నారు. మాటిచ్చి, మడమ తిప్పడం వైసిపి ప్రభుత్వానికే చెల్లుతుందని ఆరోపించారు.

సిఐకి అభినందన

ప్రజాశక్తి - ఆరిలోవ: ఆరిలోవ సిఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన గంగుల గోవిందరావును వైసిపి తూర్పు నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు, బోని శ్రీనివాసరావు అధ్వర్యంలో కొంత మంది యువకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాన్ని అందించి అభినందించారు. అభినందనలు తెలిపిన వారిలో మధురం రాజు, కార్తీక్, ఎస్‌కె సన్నా సాహెబ్ ఉన్నారు.

అపోలోలో కేన్సర్‌పై అవగాహన

మాట్లాడుతున్న అపోలో కేన్సర్ వైద్యనిపుణులు

ప్రజాశక్తి - ఆరిలోవ: ప్రపంచ కేన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఆరిలోవ అపోలో హాస్పిటల్‌లో 'అన్ మాస్క్ కేన్సర్' పేరుతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అపోలో ఆసుపత్రి ఆంకాలజిస్ట్‌ల బృందం మాట్లాడుతూ, సమాజంలో విమర్శలకు, వివక్షతకు భయపడి కేన్సర్ వ్యాధిబారిన పడినవారు కుంగిపోయి, మానసిక స్థైర్యాన్ని కోల్పోతున్నారన్నారు. నేడు ఆధునిక వైద్యసాంకేతిక పరిజ్ఞానంతో కేన్సర్ వ్యాధిని కూడా నిర్మూలించడం సులభతరమైందన్నారు. కేన్సర్ బారిన పడినవారు వ్యాధిని బయటపెట్టకుండా రహస్యంగా ఉంచాల్సిన అవసరం లేదన్నారు. మరోవైపు సమాజం సైతం కేన్సర్ పీడితులను అంటరానివారిగా చూడడం సరికాదన్నారు. కార్యక్రమంలో కేన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ రాకేష్‌రెడ్డి, డాక్టర్ సుమన్‌దాస్, డాక్టర్ రమేష్ అలుమూరి, డాక్టర్ ఆదిత్య నారాయణ, డాక్టర్ జయశ్రీ కూన, డాక్టర్ ప్రదీప్, డాక్టర్ వెంట్రపాటి, డాక్టర్ చంద్రకల్యాణ్, డాక్టర్ బాలకృష్ణ, సిఇఒ రామచంద్ర పాల్గొన్నారు.

ఫైనల్ పేమెంట్లు చెల్లించాలని
స్టీల్ కాంట్రాక్టు ఉద్యోగుల నిరసన

ఆందోళన చేస్తున్న స్టీల్ కాంట్రాక్టు కార్మికులు

ప్రజాశక్తి-ఉక్కునగరం : సింటర్ ప్లాంట్‌లో ప్రభ కన్‌స్ట్రక్షన్, టెలికాం, జెజె కంపెనీ, ఇనుస్ట్రుమెంట్ డిపార్టుమెంటు, సెన్సిటివ్ కంపెనీ కాంట్రాక్టర్లు చెల్లించాల్సిన ఫుల్ అండ్ ఫైనల్ పేమెంట్లను వెంటనే చెల్లించాలని కోరుతూ స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్టు లేబర్ యూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో ఉక్కు అడ్మిన్ భవనం వద్ద ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా యూనియన్ గౌరవాధ్యక్షులు ఒవి రావు మాట్లాడుతూ, ఉక్కు యాజమాన్యం కార్మికుల చేత పనిచేయించుకునే దానిలో చూపే శ్రద్ధ, వారికి రావాల్సిన బకాయిలను చెల్లించడంలో చూపడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంట్రాక్టు కార్మికులకు రావాల్సిన బిల్లులలో ప్రతి నెలా ఫుల్ అండ్ ఫైనల్ కోసం కాంట్రాక్టర్లు రికవరీ చేస్తున్నారన్నారు. కార్మికులకు చెల్లింపులను కాంట్రాక్టర్లు ద్వారా కాకుండా, యాజమాన్యమే నేరుగా చెల్లించాలని కోరారు. లేదంటే రానున్న రోజుల్లో ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు. నమ్మి రమణ, జి శ్రీనివాసరావు, యు సోమేష్, కె.సత్యవతి, అప్పలరాజు, చట్టి నర్సింగరావు, అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

జెడ్‌సిగా హేమావతి

కె.హేమావతి, జెడ్‌సి

ప్రజాశక్తి- వేపగుంట : జివిఎంసి ఎనిమిదో జోన్ కమిషనర్‌గా కె.హేమావతి ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల నేపథ్యంలో నిర్వహిస్తున్న బదిలీల ప్రక్రియలో భాగంగా ఇక్కడ పనిచేస్తున్న జెడ్‌సి మల్లయ్యనాయుడును విజయనగరం మున్సిపల్ కమిషనర్‌గా నియమించారు. జెడ్‌సిగా హేమావతి నెల్లూరు జిల్లా నుంచి ఇక్కడకు వచ్చారు.

మాట్లాడుతున్న స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి రామస్వామి

ఉక్కు యాజమాన్యం, గుర్తింపు యూనియన్ వైఖరికి నిరసనగా
నేడు స్టీల్ సిఐటియు ధర్నా

ప్రజాశక్తి-ఉక్కునగరం : విశాఖ స్టీల్ కార్మికులకు హక్కుగా సంక్రమిస్తున్న సౌకర్యాలను కాలరాస్తున్న యాజమాన్య వైఖరికి మద్దతుగా గుర్తింపు యూనియన్ సహకరించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ శనివారం మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు విశాఖ స్టీల్ జనరల్ హాస్పిటల్ వద్ద స్టీల్ సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని యూనియన్ గౌరవాధ్యక్షులు జె అయోధ్యరామ్, ప్రధాన కార్యదర్శి యు రామస్వామి పిలుపునిచ్చారు. శుక్రవారం ప్లాంట్‌లో సిఎంఎస్ వద్ద స్టీల్ సిఐటియు ఆఫీస్ బేరర్స్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో జె అయోధ్యరామ్, యు రామస్వామి మాట్లాడుతూ స్టీల్ యాజమాన్యం తీసుకుంటున్న నిర్ణయాలపై గుర్తింపు యూనియన్ స్పందించకపోవడం కార్మిక ద్రోహానికి చిహ్నమని మండిపడ్డారు. స్టీల్ యాజమాన్యం, గుర్తింపు యూనియన్ వైఖరులకు వ్యతిరేకంగా కార్మికులను సమాయత్తం చేసి ప్రతిఘటిస్తామన్నారు. కార్మికుల వైద్యఆరోగ్య సమస్యలపై యాజమాన్యం నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తోందని విమర్శించారు. ఫ్యాక్టరీలో పనిచేయడం వల్లే కార్మికులకు కలిగే అనారోగ్య సమస్యలకు బాధ్యత వహించాల్సిన యాజమాన్యం పట్టనట్లు వ్యవహరిస్తే ఒప్పుకునేది లేదని, దీనిపై రాజీలేని పోరాటం తప్పదన్నారు. యాజమాన్యం మొండిగా వ్యవహరిస్తే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన స్టీల్ సిఐటియు అధ్యక్షులు వైటి.దాస్ మాట్లాడుతూ యాజమాన్యం బాధ్యతలను విస్మరించి, క్రమశిక్షణ పేరుతో కార్మికులపై చర్యలు తీసుకోవడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వరంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టాలన్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వైఖరికి వ్యతిరేకంగా ఈ నెల16న రుతో 547 కర్షక సంఘాలు, 11 జాతీయ కార్మిక సంఘాలు అనేక ఫెడరేషన్లు తలపెట్టిన దేశవ్యాప్త గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో స్టీల్ సిఐటియు నాయకులు పి శ్రీనివాసరాజు, బి అప్పారావు, నీలకంఠం, గంగాధర్, కష్టమూర్తి, మరిడయ్య, మహేష్, బి ఎన్ మధుసూదన్, కెఆర్‌కె రాజు, విడి వి పూర్ణచంద్ర రావు, శ్రీనివాస్, ఎంఎస్‌వి ఉమామహేశ్వరరావు, మొహిద్దీన్, సూర్యనారాయణ, సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, వి ప్రసాద్, వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలు

క్రీడా పోటీలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక జివిఎంసి మినీ క్రికెట్ స్టేడియంలో మూడు రోజులపాటు నిర్వహించే రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలను శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు బెలూన్లను ఎగరేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, విదేశాల్లో ఎంతగానో ప్రాచుర్యం పొందిన రగ్బీ క్రీడా పోటీలను ఇక్కడ నిర్వహించడం అభినందనీయమన్నారు. గెలుపోటములను ఒకేలా స్వీకరించి, క్రీడాస్ఫూర్తిని, పోటీతత్వాన్ని అలవరచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ పోటీల్లో రాష్ట్రంలోని పలు జిల్లాలకు చెందిన 14 ఏళ్ల లోపు బాలబాలికలు పాల్గొన్నారుకార్యక్రమంలో నాల్గో వార్డు కార్పొరేటర్ దౌలపల్లి కొండబాబు, రగ్బీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎన్ లలిత్‌కుమార్, కార్యదర్శి సిహెచ్ కిషోర్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శి బి.రామాంజనేయులు, రగ్బీ ఛాంపియన్ షిప్ ఆర్గనైజింగ్ కమిటీ ఛైర్మన్, సన్ స్కూల్ డైరెక్టర్ కె శ్రీనివాసరావు, పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు, వైసిపి నాయకులు మైలపల్లి షణ్ముఖరావు, కె ఎల్లాజీ, ఎస్ కరుణాకరరెడ్డి పాల్గొన్నారు.

రిటైర్డు వ్యవసాయ విస్తరణాధికారికి సత్కారం



సింహాచలంను సత్కరిస్తున్న వ్యవసాయాధికారులు, స్థానికులు

ప్రజాశక్తి -ఆనందపురం : వ్యవసాయ శాఖలో 40ఏళ్లపాటు సుదీర్ఘంగా విశేషసేవలు అందించి ఉద్యోగ విరమణ పొందిన వ్యవసాయ విస్తరణాధికారి రంభ సింహాచలంను శుక్రవారం పెద్దిపాలెంలో అధికారులు, నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భీమిలి వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు డాక్టర్ బొడ్డేపల్లి విజయప్రసాద్ దుశ్శాలువాతో సింహాచలంను సత్కరించి, ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి కె.అప్పలస్వామి, ఉద్యానవన శాఖ జిల్లా అధికారి మన్మధరావు, వ్యవసాయ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు మాణిక్యాంబిక, జెడ్‌పిటిసి కోరాడ వెంకటరావు , వ్యవసాయ సలహా మండలి సభ్యులు మజ్జి వెంకటరావు, భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ బోని అప్పలనాయుడు, పలువురు వ్యవసాయశాఖ అధికారులు, ఉద్యోగులు, ఆర్‌బికె సిబ్బంది, సింహాచలం కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

90 రోజుల్లోనే 'మోడుకో' ఇన్‌స్టా విల్లా

ప్రజాశక్తి -మధురవాడ: నగరవాసులకు సొంత అవుట్‌హౌస్, ఫామ్‌హౌస్ కలను కేవలం 90 రోజుల్లోనే సాకారం చేసేందుకు ప్రముఖ మాడ్యులర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ 'మోడుకో' సంస్థ ముందుకొచ్చింది. ఈ మేరకు సాగర్‌నగర్ చిత్రలహరి స్టూడియోస్‌లో సంచలనాత్మక ఓపెన్ హౌస్ ఇన్‌స్టా విల్లాను ఆవిష్కరించింది. ఈ సందర్భంగా ఆ సంస్థ సిఇఒ నైటిక్ లఖానీ మాట్లాడుతూ, గ్రీన్ బిల్డింగ్ సూత్రాలతో విశాఖలో 400 వరకు మాడ్యులర్ విల్లాల తయారీకి హోటల్ కంపెనీలు, బిల్డర్లతో కలిసి పనిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. కంపెనీ మాడ్యులర్ యూనిట్లలో 90శాతం రీసైకిల్ చేయబడిన పదార్థాలను ఉపయోగించి పర్యావరణ హితంగా నియంత్రిత వాతావరణంలో తయారుచేసి, అందిస్తామన్నారు. ప్రారంభ వేడుకలో వైజాగ్ అసోసియేట్ పార్టనర్స్ అజయ్ మంచుకొండ, జనేష్ షా, ఆర్ ఎన్విరోటెక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సురేష్ చబ్ర త్రిపాఠి. మోడుకో సేల్స్ డైరెక్టర్ ప్రజ్ఞా కృష్ణ పాల్గొన్నారు.

విల్లాను ప్రారంభిస్తున్న మోడుకో సిఇఒ లఖానీ

రూ.లక్షతో స్వచ్ఛందంగా బోరు ఏర్పాటు

బోరుకు శంకుస్థాపనలో అప్పలనారాయణ, చంద్రయ్యమ్మ

ప్రజాశక్తి -పద్మనాభం : మండలంలోని పాండ్రంగి గ్రామ పంచాయతీ చిరుతగూడెంలో పాండ్రంకికి చెందిన మహంతి అప్పలనారాయణ తన సొంత నిధులు రూ.లక్షతో బోరు బావి తవ్వకం పనులను శుక్రవారం ప్రారంభించారు. వేసవిలో చిరుతగూడెం రైతు కుటుంబాలు, ప్రజలు ఏటా తాగునీటికి పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని, తన సొంత నిధులు రూ.లక్ష సమకూర్చి బోరు పనులు చేపట్టారు. ఈ పనులను గ్రామానికి చెందిన వృద్ధురాలు తాటిపూడి చంద్రయ్యమ్మ శంకుస్థాపన చేయగా, గ్రామ సర్పంచ్ పల్లి మహేష్, నేతలు కొసర అప్పలనాయుడు, పిన్నింటి వెంకటరావు, బొబ్బిలి సంతోష్, బర్నాల సత్య శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు, కాగా తాగునీటి ఎద్దడి నివారణకు అప్పలనారాయణ చొరవ, దాతృత్వంపై పలువురు ప్రశంసిస్తున్నారు.

మహిళాభ్యున్నతి ముఖ్యమంత్రి ధ్యేయం

జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఆడారి, మహిళలు

ప్రజాశక్తి-గోపాలపట్నం : మహిళాభ్యున్నతికి ముఖ్యమంత్రి జగన్ కృషి చేస్తున్నారని, వారి సంక్షేమం, ఆర్థికస్వావలంబనకు ఎన్నో పథకాలను అమలు చేస్తున్నారని విశాఖ పశ్చిమ నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త ఆడారి ఆనందకుమార్ అన్నారు. శుక్రవారం గోపాలపట్నం జెడ్‌పి హైస్కూల్ గ్రౌండ్‌లో డ్వాక్రామహిళలకు నాలుగో విడత ఆసరా ఆర్థికసాయం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నియోజకవర్గ పరిధిలోని 25 వేల మంది లబ్ధిదారులకు రూ.23 కోట్ల 20 లక్షల ఆసరా సాయం అందిస్తున్నామన్నారు. ఈసందర్భంగా జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలోపాల్గొన్న పశ్చిమ నియోజకవర్గ పరిశీలకులు ఎస్ఎ రెహమాన్, విశాఖ పార్లమెంటరీ పరిశీలకులు మళ్ల విజయప్రసాద్, జివిఎంసి కోఆప్షన్ సభ్యులు బెహరా భాస్కరరావు మాట్లాడుతూ, వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో సీఎం జగన్‌ను, పశ్చిమంలో ఆనందకుమార్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. తర్వాత ఆడారి సొంత నిధులతో భోజన సదుపాయం కల్పించారు.

ఆర్థిక బకాయిలు, ఇతర సమస్యలపై యుటిఎఫ్ రిలే నిరాహార దీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి-అనకాపల్లి

ఉద్యోగులకు ప్రభుత్వం చెల్లించాల్సిన ఆర్థిక బకాయిల చెల్లించాలని, సిపిఎస్/జిపిఎస్ విధానాలను రద్దు చేయాలని, మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) రిలే నిరాహార దీక్షలు ప్రారంభించింది. తొలి రోజు గురువారం దీక్షలను యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వత్సవాయి శ్రీలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొంది చినబ్బాయ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఉద్యోగులకు రావాల్సిన డిఎ, పిఆర్సి, పిఎఫ్, ఎపిజిఎల్ఐ, ఎస్ఎల్ తదితర ఆర్థిక బకాయిలు చెల్లించకుండా, వాటిని దారి మళ్లించడం అన్యాయమన్నారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపిఎస్ అమలు చేస్తామని గత ఎన్నికల్లో ఇచ్చిన హామీకి భిన్నంగా జిపిఎస్ తీసుకొచ్చి మోసం చేస్తుందని విమర్శించారు. ఉద్యోగులు దాచుకున్న సొమ్మును ఎవరు దోచుకుంటున్నారని, ఆ సొమ్ము ఎక్కడ దాచుకున్నారని ప్రశ్నించారు. సిపిఎస్/జిపిఎస్ విధానాలను రద్దు చేసి, ఉద్యోగులకు పాత పెన్షన్ పథకం పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యల పట్ల చిన్నచూపు చూస్తుందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఇప్పటికైనా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని లేకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కట్టా శ్రీను, గాయత్రి, కోశాధికారి జోగా రాజేష్, కార్యదర్శులు జిఎస్.ప్రకాష్, పొలిమేర చంద్రరావు, సీనియర్ నాయకులు కృష్ణంరాజు, చిట్టియ్య, రాణి, నాగ మల్లీశ్వరి, సతీబాబు, నాగభూషణం, వరప్రసాద్, సింహాచలం, శోభన్‌బాబు, ఆనంద్, శ్రీనివాసు, మోహన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు

ఎంఇఒకు వినతి పత్రం ఇస్తున్న మిడ్డేమీల్స్ కార్మికులు

మిడ్డేమీల్స్ కార్మికుల సమస్యలపై వినతి

ప్రజాశక్తి- చోడవరం

మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని చోడవరం మండల విద్యాశాఖ అధికారికి ఎపి మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షులు గూనూరు వరలక్ష్మి ఆధ్వర్యాన కార్మికులు శుక్రవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వరలక్ష్మి మాట్లాడుతూ మిడ్డేమీల్స్ కార్మికుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి పలు మార్లు తీసుకెళ్లినా పరిష్కరించకపోవడం దారుణమన్నారు. తమ సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఆందోళన కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఇందులో భాగంగా ఈనెల 5వ తేదీన అనకాపల్లి జిల్లాలో కార్మికులు నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి వి.శ్రీనివాసరావు, చోడవరం డివిజన్ నాయకులు ఎస్‌వి నాయుడు, మిడ్డేమీల్స్ కార్మికులు ఆర్.బుచ్చి రాజమ్మ, అప్పలనరసమ్మ, రూప, లక్ష్మి, సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.

నిధులు రాబట్టడంలో ఎంపీలు విఫలం

బుద్ద రాజేష్

ప్రజాశక్తి -అనకాపల్లి : కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపుల్లో ఉమ్మడి విశాఖపట్నం జిల్లాకు నిధులు రాబట్టడంలో విశాఖపట్నం, అనకాపల్లి ఎంపీలు వైఫల్యం చెందారని ఉత్తరాంధ్ర చర్చ వేదిక నాయకులు బుద్ధ రాజేష్ విమర్శించారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ విశాఖపట్నం స్టీల్ ప్లాంట్లకు నిధులు, సొంతంగా గనులు కేంద్రం కేటాయించలేదని, వాటిని ఎంపీలు రాబట్టలేకపోయారని విమర్శించారు. అనకాపల్లి ఎంపీ సత్యవతి గత వారం విలేకరుల సమావేశంలో రైల్వే జోన్ కోసం 53 ఎకరాల భూమి కేటాయించినట్లు, అందులో 20 ఎకరాలు రైల్వే జోన్ కార్యాలయం నిర్మాణం కోసం కేటాయించారని తెలియజేశారని పేర్కొన్నారు. కాని స్వయంగా కేంద్ర రైల్వే మంత్రే రాష్ట్ర ప్రభుత్వం 53 ఎకరాలు ఇవ్వలేదని చెప్పడం అధికార పార్టీ ఎంపీల పనితీరుకు, అబద్దాలకు నిదర్శనమన్నారు. రాబోయే ఎలక్షన్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని బుద్ద రాజేష్ హెచ్చరించారు.

సచివాలయ వ్యవస్థతో ఉచితంగా సేవలు

ప్రజాశక్తి-చోడవరం : సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు అనేక సేవలు ఉచితంగా అందుతున్నాయని స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అన్నారు. మండలంలోని అంకుపాలెం, గజపతినగరం గ్రామాల్లో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా గ్రామీణ వ్యవస్థను మెరుగుపరిచేందుకు వైకాపా ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చిందని చెప్పారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసిపిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గాడి కాసు, వైస్ ఎంపిపిలు బుద్ద గంగరాజు, బైన కుమారీశ్వరరావు, వైకాపా మండల అధ్యక్షుడు దొడ్డి వెంకటరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యారావు, సర్పంచులు నాగులపల్లి రాంబాబు, మల్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి జిల్లాలో స్వయం ఉపాధి కోసం ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు నడుపుతున్న వారు, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు ఏర్పాటు చేస్కోడానికి ఆసక్తి గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఏపీ ఎఫ్‌పిఎస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి ప్రభాకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యాపారాభివృద్ధికి కావాల్సిన అధునాతన పరికరాల కొనుగోలుకు, వర్కుషెడ్ నిర్మాణానికి అయ్యే వ్యయంలో 10 శాతం మాత్రమే లబ్దిదారుని పెట్టుబడి, ప్రభుత్వం బ్యాంకు ద్వారా 90 శాతం రుణ సౌకర్యం కల్పిస్తూ, అందులో 35 శాతం రాయితీ అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలో రైతులు, మహిళలు, నిరుద్యోగులు, స్వయం సహాయక బృందాలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 18 సంవత్సరాలు నిండినవారు, ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో తమ పరిశ్రమ అభివృద్ధి లేదా నూతన పరిశ్రమ స్థాపన చేయబోవువారు అర్హులన్నారు. ఆసక్తి గల దరఖాస్తుదారులు జి. ప్రభాకర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఏపీఎఫ్‌పిఎస్‌ను జిల్లా హార్టికల్చర్ కార్యాలయంలో తమ ఆధార్, పాన్, కరెంటు బిల్, బ్యాంకు పాసుబుక్ తీసుకుని సంప్రదించాలని, లేదా 9603222037 నెంబర్‌కు వాట్సాప్ చేయాలని కోరారు.

మండలాధికారులు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి- విలేకర్ల యంత్రాంగం

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అనకాపల్లి, విశాఖ జిల్లాల్లో పలు మండలాలకు బదిలీపై వచ్చిన తహశీల్దార్లు, ఎంపిడిఒలు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.

తహశీల్దార్లు...

కె.కోటపాడు : కె.కోటపాడు మండల తహశీల్దారుగా జె.ఈశ్వరమ్మ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈశ్వరమ్మ శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం నుంచి బదిలీపై ఇక్కడకు విచ్చేశారు. ఆమెను డిప్యూటీ తహశీల్దారు రమేష్‌బాబు, కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలు, వీఆర్ఏలు కలిసి పుష్ప గుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు.

దేవరాపల్లి : దేవరాపల్లి మండల తహసీల్దార్‌గా జి.లక్ష్మీనారాయణ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ తహసీల్దార్‌గా పని చేసిన ఎం.లక్ష్మి శ్రీకాకుళం జిల్లా కవిటి మండలానికి బదిలీ కాగా, అదే జిల్లాకు చెందిన సరుబుజ్జిలి మండల తహసీల్దార్ లక్ష్మీనారాయణ బదిలీపై ఇక్కడకు వచ్చారు.

మునగపాక : మునగపాక మండల తహసీల్దారుగా బి.పాపారావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. విజయనగరం జిల్లా మెంటాడ మండల తహసీల్దారుగా పనిచేసిన ఆయన బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు మండల రెవెన్యూ కార్యాలయాల సిబ్బంది, విఆర్‌ఒలు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

బుచ్చయ్యపేట : బుచ్చయ్యపేట మండల తహశీల్దారుగా కె.శ్రీకాంత్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. విజయనగరం కలెక్టరేట్లో సూపరింటెండెంట్‌గా పని చేస్తున్న శ్రీకాంత్ బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఈ మేరకు డిప్యూటీ తాసిల్దార్ అరుణ్ చంద్ర, సుధాకర్, రెవెన్యూ సిబ్బంది అభినందనలు తెలిపారు.

కోటవురట్ల : కోటవురట్ల మండల తహసిల్దార్‌గా బాణం వెంకటరమణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన శ్రీకాకుళం మండలం రణస్థలం వద్ద కొవ్వాడ అణు విద్యుత్ స్పెషల్ ల్యాండ్ ఎక్యుజేషన్ ప్రత్యేక అధికారిగా పని చేస్తూ బదిలీపై వచ్చారు, ఇక్కడ పనిచేసిన తహసిల్దారు జానకమ్మ శ్రీకాకుళం జిల్లా మలియాపుట్ మండలం బదిలీపై వెళ్లారు.త హసిల్దార్ మాట్లాడుతూ, రానున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సిబ్బంది, నాయకులు సహకారం అందించాలన్నారు.

మునగపాక తహశీల్దారుకు శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

నక్కపల్లి : నక్కపల్లి మండల తహసీల్దార్‌గా ఎం శ్రీకాంత్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. శ్రీకాకుళం జిల్లా నుండి ఆయన బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఈ మేరకు డిటి నీరజ, రెవిన్యూ సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసారు. ఇప్పటివరకు తహసీల్దార్‌గా పనిచేసిన అంబేద్కర్ శ్రీకాకుళం జిల్లాకు బదిలీ అయ్యారు.

పాయకరావుపేట : పాయకరావుపేట తహసిల్దార్‌గా జివి సూర్యనారాయణ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ తహసిల్దార్‌గా పని చేసిన జయప్రకాష్‌ను పార్వతీపురంకు బదిలీ చేశారు.

నర్సీపట్నంటౌన్ : మండల తహశీల్దార్‌గా శ్రీరాములు బాధ్యతలు చేపట్టారు. శ్రీకాకుళం జిల్లా నుంచి ఆయన బదిలీపై ఇక్కడికి వచ్చారు. ప్రస్తుత ఇన్చార్జ్ తహశీల్దార్ అన్నాజీరావు నుండి బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయ సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు.

రావికమతం : మండల తహసీల్దార్‌గా రామారావు బాధ్యతలు చేపట్టారు. ఇంతవరకు ఇక్కడ పనిచేసిన మహేశ్వరరావును విజయనగరం జిల్లాకు బదిలీ చేసారు. ఆయన స్థానంలో శ్రీకాకుళం జిల్లా బూర్జ మండలంలో పనిచేస్తున్న రామారావును బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసారు.

గొలుగొండ : మండల తహశీల్దార్‌గా ప్రభాకరరాజు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. శ్రీకాకుళం జిల్లా టెక్కలి నుంచి బదిలీపై ఆయన ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా డిటి ఆనందరావు, రెవెన్యూ ఉద్యోగులు ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిశారు.

మాకవరపాలెం : మండల తహశీల్దార్‌గా బి.మురళీమోహన్‌రావు బాధ్యతలు స్వీకరించారు. రెవెన్యూ ఉద్యోగులు ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ తహశీల్దార్‌గా పని చేసిన ప్రసాదరావు శ్రీకాకుళం జిల్లాకు బదిలీ అయ్యారు.

పెందుర్తి : పెందుర్తి తహశీల్దార్‌గా ఎం.వెంకటరావు శుక్రవారం ఉద్యోగ బాధ్యతలను చేపట్టారు. ఎన్నికల నేపథ్యంలో నిర్వహిస్తున్న బదిలీల్లో భాగంగా శ్రీకాకుళం నుండి ఇక్కడికి వచ్చారు. ఈసందర్భంగా మాట్లాడుతూ, ప్రజలకు అందుబాటులో ఉండి సాధ్యమైనన్ని సమస్యలను పరిష్కరిస్తానన్నారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకరించాలన్నారు. ఓటర్లకు సంబంధించి ఏవైనా సమస్యలుంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలన్నారు.

ఆనందపురం : స్థానిక మండల తహశీల్దార్‌గా జి.హేమంత్‌కుమార్ శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. విజయనగరం జిల్లా జామి మండలం నుంచి హేమంత్‌కుమార్ బదిలీపై రాగా, ఇక్కడ పనిచేసిన తహశీల్దార్ లోకవరపు రామారావును శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటకు బదిలీ చేశారు. కొత్త తహశీల్దార్‌ను డిటి రాజేష్, కార్యాలయ సిబ్బంది, స్థానిక నేతలు స్వాగతించి, అభినందనలు తెలిపారు.

అచ్యుతాపురం : అచ్యుతాపురం మండలానికి కొత్తగా వచ్చిన మండల స్థాయి అధికారులు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. మండల తహశీల్దారుగా పి.సరోజినీ, ఎంపిడివోగా సురేష్ కుమార్, ఎస్ఐగా ఎం.నారాయణరావు విధుల్లో చేరారు.

ఎస్ఐ నారాయణరావు

ఎంపిడిఒలు...

అనకాపల్లి : అనకాపల్లి ఎంపిడిఒగా పివివిఎం మోహన్ కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి గొర్లి సూరిబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపిపి సూరిబాబు ఎంపిడివోను అభినందించారు.

బుచ్చయ్యపేట : బుచ్చయ్యపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా టివిఎస్ వెంకటాచార్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. తూర్పుగోదావరి జిల్లా అయినవిల్లి మండలం నుండి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇప్పటి వరకు ఇక్కడ ఎంపిడిఓగా విధులు నిర్వహించిన సువర్ణ రాజు అల్లూరి జిల్లా చింతూరుకు బదిలీ అయ్యారు. నూతన ఎంపిడిఓ వెంకటాచార్యను కార్యాలయ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు కలిసి అభినందించారు.

విద్యార్థులకు లేహ్యం పంపిణీ

ప్రజాశక్తి- కశింకోట : మండలంలోని కన్నూరుపాలెం హైస్కూల్‌లో ఆయుర్వేద లేహ్యం శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేద వైద్య అధికారి లావణ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని, సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామ్ ప్రసాద్ పాల్గొన్నారు

ముమ్మరంగా రబీ వరినాట్లు

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట : మండలంలోని పెద్దాడ, విజయరామరాజుపేట, మంగళాపురం, చిన్నప్పన్నపాలెం, బుచ్చయ్యపేట, కందిపూడి తదితర గ్రామాల్లో రబీ సాగులో భాగంగా వరి నాట్లను ముమ్మరంగా రైతులు నాటుతున్నారు. వ్యవసాయ మోటార్లు, సాగునీటి అవకాశాలు ఉన్నటువంటి భూముల్లో కొద్ది రోజుల క్రితం వరి నారును వేశారు గత రెండు మూడు రోజులుగా పంట పొలాలను దమ్ములు చేసి వరినాట్లు వేస్తున్నారు

వరి నాట్లు వేస్తున్న రైతులు

రోడ్డు పునర్నిర్మించి ప్రాణాలు కాపాడండి

సంతకాల సేకరణలో సిపిఎం సీనియర్ నాయకులు రామ సదాశివరావు

ప్రజాశక్తి-అచ్యుతాపురం

అచ్యుతాపురం -అనకాపల్లి రోడ్డును పునర్నిర్మాణం చేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని సిపిఎం సీనియర్ నాయకులు కాంగ్రేగుల రామ సదాశివరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శిథిలమైన రహదారి పునర్నిర్మాణానికై సిపిఎం ఆధ్వర్యాన చేపట్టిన సంతకాల సేకరణ మూడో రోజుకు చేరింది. ఇందులో భాగంగా శుక్రవారం హరిపాలెం గ్రామంలో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ మార్గంలో రాకపోకలు సాగించే ప్రతి ఒక్కరూ వచ్చి సంతకాలు చేసి, సిపిఎం చేపట్టిన పోరాటానికి మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా రామసదాశివరావు మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా ఈ రహదారిపై వాహనాల రాకపోకలు అత్యధిక సంఖ్యలో పెరిగాయని, నాటి నుండి ప్రభుత్వాలు మారిన ఈ రహదారి అభివృద్ధి చెందలేదని పేర్కొన్నారు. ఎన్నికల హామీగా రహదారి పునర్నిర్మాణం కొనసాగుతుందన్నారు. ఎస్ఇజెడ్‌కు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని విశాలమైన రహదారులు నిర్మిస్తామని పాలకులు చెప్పిన మాటలు నీలమూటలుగా మిగిలాయన్నారు. ఈ ప్రాంత ప్రజలు మనుషులని ప్రభుత్వాలు మరిచిపోయినట్లుందని విమర్శించారు. ఇప్పటికైనా నిధులు మంజూరు చేసి రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం అచ్యుతాపురం కన్వీనర్ ఆర్ రాము, సీనియర్ నాయకులు బుద్ధ రంగారావు, కన్నంనాయుడు, పరదేశి నాయుడు, బాబురావు, బి రామ్‌కుమార్, బత్తిన అప్పారావు, పోలారపు వెంకునాయుడు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం నాయకులు రామసదాశివరావు

మంచినీటి బోరు ప్రారంభం

ప్రజాశక్తి-చోడవరం : చోడవరం పంచాయతీ ఏడో వార్డులో అలమండ ఈశ్వరరావు ఇంటి దగ్గర ఎంపీటీసీ నిధులతో ఏర్పాటు చేసిన మంచినీటి బోరును ఎంపీపీ గాడి కాసు శుక్రవారం ప్రారంభించారు. అలాగే 9వ వార్డులో బ్రెల్ గ్రౌండ్ దగ్గర ఒక బోరు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండి నుకాలమ్మ శ్రీను, 7వవార్డు మెంబర్ ఓరుగంటి నాగమణి నెహ్రూబాబు, ఎంపీటీసీ పొట్నూరు అరుణ, తొమ్మిదవ వార్డు మెంబర్ పొట్నూరు లక్ష్మి అప్పారావు, కేశవ స్వామి గుడి మాజీ చైర్మన్ అలమండ ఈశ్వరరావు, అలమండ శ్రీను, వాలంటీర్ కాశీ పాల్గొన్నారు.

వాడ్రాపల్లిలో రైతు సదస్సు

ప్రజాశక్తి -మునగపాక : మండలంలోని వాడ్రాపల్లి గ్రామ సచివాలయంలో సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు ఆధ్వర్యంలో శుక్రవారం రైతు సదస్సు జరిగింది. కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ తులసి రైతులకు కొత్త వంగడాలపై అవగాహన కల్పించారు. ఆకు ముడత తెగులు నివారణ, మందులు వాడే విధానం, రెండు పంటలు తీసి సులభతరమైన సేద్యంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్‌బికె కమిటీ సభ్యులు, గృహ సారథులు, సచివాలయ సిబ్బంది,పాల్గొన్నారు.

లేగ దూడల ప్రదర్శన

ప్రజాశక్తి- వడ్డాది : బుచ్చయ్యపేట మండలం కోమలపూడి గ్రామంలో పశుసంవర్ధ శాఖ ఆధ్వర్యంలో లేగ దూడల ప్రదర్శన శుక్రవారం నిర్వహించారు. పశుసంవర్ధకశాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బి.రామ్మోహన్రావు, విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ లేగ దూడల ప్రదర్శనను ప్రారంభించారు. సుమారుగా 50 మేలు జాతి ఆవు పెయ్యిలను ప్రదర్శించారు. అందులో మొదట మూడు స్థానాల్లో గెలుపొందిన వాటికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బి రామ్మోహన్రావు పెయ్యిలా పెంపకంలో తెలుసుకోవాల్సిన మెలకులను తెలియజేశారు. ప్రదర్శనలో కరణం అప్పారావుకి మొదటి బహుమతి, గేదెల సత్యనారాయణకు రెండో బహుమతి, గుద్దేటి కోటి వరహాలకు మూడవ బహుమతి లభించాయి. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ శివకుమార్, వివిధ గ్రామాల పాల సంఘం అధ్యక్షులు, ఎల్ సింగవరం సర్పంచ్ మధు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం

ప్రజాశక్తి - పరవాడ : మండలంలోని ముత్యాలమ్మపాలెంలో పంచాయతీ కన్వీనర్ బొండి అచ్చిబాబు ఆధ్వర్యంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. జడ్పిటిసి పైల సన్యాసిరాజు దీనిని ప్రారంభించారు. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున వచ్చి వైద్యం చేయించుకున్నారు. వైద్యులు కంటి పరీక్షలు చేసి కళ్ళ అద్దాలు మంజూరు చేశారు. జబ్బు ఎక్కువ వున్నవారికి కార్పొరేట్ హాస్పిటల్‌కు సిఫారసు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బూస అప్పలరాజు, సూరడ చిన్న మెసేను, సూరడ స్పీడ్ మసేను, అర్లీల్లి మెసేను, మోస కొండబాబు, మైలపల్లి అప్పన్న, చింతకాయల అప్పారావు, డాక్టర్ జ్యోతి, డాక్టర్ జానీత్ రెడ్డి, డాక్టర్ మానస, డాక్టర్ క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అదీప్‌రాజ్ సుడిగాలి పర్యటన

ప్రజాశక్తి- సబ్బవరం : మండలంలోని ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ శుక్రవారం సుడిగాలి పర్యటన చేశారు. మండలంలోని నారపాడు, అసకపల్లి, పైడివాడ, గొల్లల పాలెం, అమృతపురం, తవ్వవానిపాలెం గ్రామాల్లో నిర్మించిన రైతు భరోసా కేంద్రాలు, వెల్నెస్ సెంటర్ల భవనాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భోగం సూర్యకుమారి రామనాయుడు, గొర్లి నూకరాజు, కాపుశెట్టి శేషుబాబు, కర్రి బాబు, కర్రి అప్పారావు, వడ్డాది అప్పలరాజు, మోపాడ అప్పారావు, బయలపూడి గౌరీ రామారావు, సింగంపల్లి శ్రీనివాసరావు, బోకం స్వామి నాయుడు, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో విజయమే లక్ష్యం

ప్రజాశక్తి -కశింకోట : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా నాయకులు కృషి చేయాలని వైసిపి అనకాపల్లి నియోజకవర్గం ఇన్‌చార్జి మలసాల భరత్‌కుమార్ పిలుపునిచ్చారు. కశింకోట మండలం బయ్యవరంలో వైసిపి నాయకులతో శుక్రవారం భరత్‌కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పార్టీని పటిష్టపర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మీ గున్నయ్య నాయుడు, అనకాపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లవిల్లి శ్రీనివాసరావు, జడ్పిటిసి దంతులూరి శ్రీధర్‌రాజు, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి మల్ల బుల్లిబాబు, మండల అధ్యక్షులు మలసాల కిషోర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కరక సోము నాయుడు, యువజన విభాగం నాయకులు మలసాల కుమార్‌రాజా పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్

ప్రజాశక్తి- కె.కోటపాడు : ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన వైఎస్.జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు అన్నారు. ఈనెల 5న మండలంలోని గొండు పాలెంలో నిర్వహిస్తున్న టిడిపి అధినేత చంద్రబాబు రా.. కదలిరా.. బహిరంగ సభకు సంబంధించిన వేదిక వద్ద శుక్రవారం భూమి పూజ చేశారు. టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ద నాగజగదీశ్వరరావు ఆధ్వర్యాన సభా ప్రాంగణాన్ని పరిశీలించారు. దగ్గరలో హెలిప్యాడ్ ఏర్పాటు, వాహనాల పార్కింగ్ తదితర వాటిపై పలు సూచనలు చేశారు. అనంతరం బుద్ద నాగ జగదీశ్వరరావు మాట్లాడుతూ టిడిపి నియోజకవర్గం ఇన్‌చార్జి పివిజి కుమార్, మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, సీనియర్ నాయకులు పైలా ప్రసాదరావు అభిప్రాయ భేదాలను పక్కనపెట్టి సభ విజయవంతమయ్యేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో చోడవరం మాజీ ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్.రాజు, పార్టీ నాయకులు బత్తుల తాతయ్యబాబు, గూనూరు ముల్లునాయుడు, బండారు అప్పలనాయుడు, స్థానిక నాయకులు రొంగలి మహేష్, దాడి ఎరుకునాయుడు పాల్గొన్నారు.

సబ్జెక్టు, ప్రాథమిక అంశాలపై పట్టు సాధించాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు సబ్జెక్టు ప్రాథమిక అంశాలపై పట్టు సాధించాలని డిజైర్ టు డిజైన్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సోమశేఖర నాయుడు సూచించారు. స్థానిక డైట్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఐఈ (ఐ) స్టూడెంట్ చాప్టర్, సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో గెస్ట్ లెక్చర్‌ను వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సివిల్ ఇంజనీర్‌గా మన వ్యక్తిత్వాన్ని పెంపొందించుకునే క్రమంలో సబ్జెక్టు ప్రాథమికాంశాలపై బలమైన పునాదిని నిర్మించుకోవాలని సూచించారు. క్లాస్ రూమ్ లెర్నింగ్‌కు బదులుగా సివిల్ ఇంజనీరింగ్‌ను ప్రకృతి నుంచి నేర్చుకోవాలని, పరిజ్ఞానం పెంపొందించుకునేలా ప్రయత్నించాలని, తద్వారా విద్యార్థులకు సివిల్ ఇంజనీరింగ్ రంగంలో ఉపాధి అవకాశాలు పెంచడానికి ఈ గెస్ట్ లెక్చర్ దోహదపడుతుందని ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ వైకుంఠ రావు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కళాశాల సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ఎ దేవి ప్రసాద్, స్టూడెంట్ చాప్టర్ కన్వీనర్ హేమంత్ కుమార్, ఇంజనీర్ సోమశేఖర్ నాయుడుని కళాశాల ప్రిన్సిపాల్ సివిల్ విభాగాధిపతి, సివిల్ ఇంజనీరింగ్ అధ్యాపకులు జ్ఞాపిక అందించి సాలువాతో సన్మానించారు.

ఉత్తమ జైలు అధికారులకు సత్కారం

ప్రజాశక్తి -అనకాపల్లి : జిల్లా ఉత్తమ జైలు అధికారులుగా జిల్లా కలెక్టర్ కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులు అందుకున్న జైలు సూపరింటెండెంట్ వైఎన్.గణేశ్ రెడ్డి, జైలు వార్డర్ కె.అప్పలనాయుడులను సిద్దార్థ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు బల్లా నాగభూషణం ఆధ్వర్యంలో శుక్రవారం సత్కరించారు. కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు పట్నాల కృష్ణ మోహన్, సహాయ కార్యదర్శి రొబ్బి మల్లేశ్వర రావు, కార్యవర్గ సభ్యులు బొడ్డు సోమరాజు, డేగల రామ్ ప్రసాద్, పెదిరెడ్ల సుజాత, మాజీ జైలు చీఫ్ వార్డర్ మైలపల్లి నూకరాజు, జైల్ సిబ్బంది, రిమాండ్ ఖైదీలు పాల్గొన్నారు.

నేడు గౌరీ పరమేశ్వరుల మహోత్సవం

ప్రజాశక్తి- మునగపాక : మండల కేంద్రం మునగపాకలో శనివారం జరుగు గౌరీ పరమేశ్వరుల మహోత్సవాన్ని జయప్రదం చేయాలని ఉత్సవ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు పెంటకోట ఆదినారాయణ, ఆడారి అప్పలనాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. దూరప్రాంతాల నుండి వచ్చిన భక్తులు దర్శనార్థం ప్రత్యేక ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేశామన్నారు. ఉదయం నుండి గౌరీ పరమేశ్వరులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. శనివారం రాత్రి భక్తులు వినోదార్థం పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

రబీ పంటపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి-దేవరాపల్లి : రబీ రెండవ పంటపై వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు శుక్రవారం రైతులకు అవగాహన కల్పించారు. మండల కేంద్రం దేవరాపల్లి సంత తోట దగ్గర ఉన్న పొలాల్లో మినుము, నువ్వులు పంటలను మండల వ్యవసాయాధికారి ఎల్వై కాంతమ్మతో కలిసి కొండంపూడి శాస్త్రవేత్తలు డాక్టర్ రాజ్ కుమార్, డాక్టర్ సౌజన్య, డాక్టర్ బాబు పరిశీలించారు. వేరుశనగలో వేరు మొదలు కుళ్ళు తెగులును గుర్తించి, అది ఎలా సోకుతుంది, వాటి నివారణ చేపట్టాల్సిన చర్యలు గురించి తెలియజేశారు. కాపర్కి క్లోరైడ్ మందును 3 గ్రాములు 1 లీటరు నీటికి కలిపి మొక్క మొదళ్ళ తడిచే విధంగా పిచికారీ చేయాలన్నారు. మినుములో బూడిద తెగులును గుర్తించి వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు చెప్పి, ప్రొఫికోనజోల్ 1 లీటరు నీటికి 1 మిల్లీ గ్రాముల మందును కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి ఎస్ కిరణ్ కుమార్, ఏఈఓలు పాల్గొన్నారు.

వృద్ధులకు ఆసరాగా పింఛను

ప్రజాశక్తి- కె.కోటపాడు : ప్రభుత్వం ఇస్తున్న రూ.3000 పింఛను వృద్ధులకు ఆసరాగా నిలుస్తోందని, వారు నెలంతా గౌరవంగా జీవించేందుకు ఎంతగానో తోడ్పడుతుందని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. మండల కేంద్రం కె.కోటపాడులో శుక్రవారం రెండవ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం జంగాల కాలనీ నుండి మేడిచర్ల బీటీ రోడ్డుకు రూ.90 లక్షలతో నిర్మించిన రోడ్డును, రూ.12 లక్షలతో నిర్మించిన రెండు రుద్ర భూముల రోడ్లు, షెల్టర్లను, రూ.5.60 కోట్లుతో హాస్పటల్ ఆధునికీకరణ పనులను డిప్యూటీ సిఎం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఈర్లె అనురాధ, ఎంపీపీ రెడ్డి జగన్మోహన్, దేవరాపల్లి జెడ్పీటీసీ కర్రి సత్యం, వైసిపి నాయకులు బూరె బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

అభయాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం

ప్రజాశక్తి - కశింకోట : కసింకోట గ్రామం గుర్రంజాపువా కాలనీలో శ్రీఅభయాంజనేయ స్వామి వారి ఆలయం ద్వితీయ వార్షిక మహోత్సవం శుక్ర వారం ఘనంగా జరిగింది. టిడిపి విశాఖ జిల్లా మాజీ అధ్యక్షులు దాడి రత్నాకర్ విచ్చేసి స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అక్కడ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై నిరసన

ప్రజాశక్తి -అనకాపల్లి

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ స్ట్రగుల్ కమిటీ పిలుపులో భాగంగా అనకాపల్లి జిల్లా అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో విద్యుత్ శాఖలో పని చేస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులు శుక్రవారం నిరసన తెలిపారు. అనంతరం జిల్లా అసిస్టెంట్ లేబర్ కమిషనర్ వసంతరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నేతలు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ శాఖలో కాంట్రాక్టు అవుట్సోర్సింగ్, పీస్‌రేట్లు పేరుతో శ్రమ దోపిడీకి గురవుతున్నారన్నారు. అధికారంలోకి రాగానే అందరినీ పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చిన జగన్, మాట తప్పారన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్న సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయడం లేదన్నారు. ఉద్యోగ భద్రత లేదని, దీంతో ప్రమాదాల సమయంలో మరణించి వారి కుటుంబాలకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సచివాలయం పరిధిలో పనిచేస్తున్న గ్రేట్ 3 లైన్ మేన్‌లకు విద్యుత్ శాఖ జీతాలు ఇస్తుందని, వారి ప్రమోషన్లకు నోచుకోవడం లేదన్నారు. విద్యుత్ శాఖలో ఖాళీలను భర్తీ చేయకపోవడంతో వున్న వారిపై పనిభారం విపరీతంగా పెరిగిపోయిందన్నారు. ఖాళీలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ విద్యుత్ స్ట్రగుల్ జేసీసీ నాయకులు ప్రేమ చంద్రశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.సత్యనారాయణ, డివిజన్ నాయకులు, జమీలు, కేదారేశ్వర రావు, నాగ అప్పారావు, శంకర్రావు, మాధవి, రవి కుమార్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆర్.శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

అసిస్టెంట్ లేబర్ కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న కార్మికులు

రోడ్డు నిర్మించాలని గిరిజనుల ధర్నా

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:ల్యాండ్ ఎక్కువేషన్ ఆఫీసర్(ఆర్డీవో) ఆదేశాలను మున్సిపల్ కమిషనర్ అమలు చేయాలంటూ నర్సీపట్నం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం వద్ద శుక్రవారం లింగాపురం ఆదివాసీ గిరిజనులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం 5వ షెడ్యూల్ సాధన కమిటీ జిల్లా గౌరవ అధ్యక్షులు కె.గోవిందరావు మాట్లాడుతూ, మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు లింగాపురం ఆదివాసి గిరిజన గ్రామంలో 500 మంది ఎస్టీ కొండదొర గిరిజనులు నివసిస్తున్నారన్నారు. ఈ గ్రామానికి వెళ్లాలంటే బలిఘట్టం గ్రామం నుండి వరాహనదిపై బ్రిడ్జి నిర్మాణం చేశారని, దీనికి అప్రోచ్ రోడ్డు లేక పోవడంతో బ్రిడ్జిపై నుండి నడుచుకుంటూ వస్తూ తిరిగి వరాహనది దాటుకుంటూ రావాల్సి వస్తుందన్నారు. 2022 సంవత్సరం అక్టోబర్‌లో లింగాపురం ఆదివాసి గిరిజన విద్యార్థులు జగన్ మామయ్య మా గ్రామానికి రోడ్డు వేయాలని చేతులు జోడించి విన్నవించడం జరిగిందన్నారు. దీనికి అప్పటి కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వం. తక్షణమే అప్రోచ్ రోడ్డు నిర్మాణం చేయాలని ఆదేశించారన్నారు. అప్పటి ఆర్డీవో భవానీ శంకర్ గ్రామాన్ని సందర్శించి వాస్తవ పరిస్థితిని ప్రభుత్వానికి వివరించారన్నారు. దీనికి జిల్లా కలెక్టర్ ల్యాండ్ ఎక్కువేషన్ చేయాలని మున్సిపల్ కమిషనర్, ఆర్డీవోను ఆదేశించడంతో మున్సిపల్ భూయజమానికి డబ్బులు చెల్లించాలని, భూమిని స్వాధీనం చేసుకోవాలని ఆదేశించారన్నారు. నేటికీ చర్య చేపట్టపోవడంతో మున్సిపల్ కార్యాలయం వద్ద గిరిజనుల ఆందోళన చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఆదివాసీ గిరిజనుల ధర్నాకు జనసేన, టీడీపీ కౌన్సిలర్లు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగాపురం ఆదివాసి గిరిజనులు, 20వ వార్డు కౌన్సిలర్ రామరాజు పాల్గొన్నారు.

ఆందోళన చేపడుతున్న గిరిజనులు , నాయకులు

మాట్లాడుతున్న అనిత

టిడిపితో మత్స్యకారుల అభ్యున్నతి

- మాజీ ఎమ్మెల్యే అనిత

ప్రజాశక్తి-నక్కపల్లి:తెలుగుదేశం ప్రభుత్వం మత్స్యకారులకు పెద్ద పీట వేసిందని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత అన్నారు. నక్కపల్లిలో క్రిష్ టౌన్ షిప్‌లో ఆమె స్వగృహంలో శుక్రవారం నియోజకవర్గ మత్స్యకార నేతలతో సమావేశం నిర్వహించారు. మత్స్యకారుల సమస్యలను అడిగి తెలుసుకుని భవిష్యత్తు కార్యాచరణపై చర్చించారు.టిడిపి ప్రభుత్వంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మత్స్యకార గ్రామాల అభివృద్ధి చేయడంతో పాటు, మత్స్యకారుల అభ్యున్నతకు ఎంతగానో కృషి చేశానన్నారు.అనేక గ్రామాల్లో రోడ్లు, ఇతర వసతి సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి తీసుకురావడానికి మత్స్యకారులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు.మండలంలోని రాజయ్యపేటకు చెందిన మాజీ సర్పంచ్ పిక్కి సత్యారావు టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార నాయకులు పాల్గొన్నారు.

ఆర్‌డిఒకు ఫిర్యాదుపత్రం ఇస్తున్న కౌన్సిలర్

ఆర్‌డిఒకు ఫిర్యాదు

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:నిర్మించిన వేసిన రోడ్డుకు మళ్లీ టెండర్ పిలిచారంటూ జనసేన పార్టీ 9వ వార్డు కౌన్సిలర్ అద్దేపల్లి సౌజన్య ఆరోపించారు. ఈ విషయమై శుక్రవారం నర్సీపట్నం ఆర్డీవో జయరాంకు ఫిర్యాదు పత్రం అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఇప్పటికే ముఖ్యమంత్రి గ్రాంటు ఇచ్చిన వెంకటేశ్వరస్వామి గుడి నుండి పెదబొడ్డేపల్లి వరకు వేసే రోడ్డు మధ్యలో 15వ ఆర్థిక సంఘం నిధులు నుండి రూ.3.12లక్షలతో రోడ్డు వేసేందుకు టెండర్ పిలిచే ప్రక్రియ ప్రారంభించారన్నారు. ముఖ్యమంత్రి గ్రాంటు ద్వారా వేసే రోడ్డులోనే మరొక రోడ్డు వేయడం ప్రజాధనాన్ని వృధా చేయడమే అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్ పాల్గొన్నారు.

నిరుపయోగంగా తాగునీటి బోరు

ప్రజాశక్తి-దుంబ్రిగుడ:మండలంలోని జంగడివలస అంగన్వాడి కేంద్రంలో నిర్మించిన బోరు ప్రస్తుతం మరమ్మతుకు గురై నిరుపయోగంగా మూలన పడింది. దీంతో అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు పౌష్టికాహారం వండి పెట్టేందుకు ఇబ్బందులు పడుతున్నారు.సుమారు ఆరు నెలలు గడుస్తున్న ఎప్పటికీ నిరుపయోగంగానే ఉందని గ్రామస్తులు అంటున్నారు. అధికారులు స్పందించి బోరు మరమ్మత్తు చేపట్టాలని కోరారు.

వైసిపి పాలనలో నియోజకర్గం అభివృద్ధి : ధర్మశ్రీ

ప్రజాశక్తి -కొత్తకోట:చోడవరం నియోజకవర్గం లో నాలుగున్నర ఏళ్లలో సుమారు రూ.4,800 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులు చేపట్టామని ప్రభుత్వం విప్, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ స్పష్టం చేశారు. రావికమతం మండలంలో శుక్రవారం ధర్మశ్రీ సుడిగాలి పర్యటన చేశారు. మండలంలో కన్నంపేట, రావికమతం, చిన పాచిల, కవ్వగుంట, కొట్నాబిల్లి, నాగన్నపాలెం, కొమిర, గుడివాడ,మరుపాక, గర్నికం, మేడివాడ, కానాడ తదితర గ్రామాలలో రూ.14 కోట్లు తో చేపట్టిన రైతు భరోసా కేంద్రాలు, గ్రామ సచివాలయం, వైద్య ఆరోగ్య సబ్ సెంటర్లతో పాటు బిటి రోడ్లు, సిసి రోడ్లు తదితర అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ధర్మశ్రీ మాట్లాడుతూ, వైసీపీ ప్రభుత్వం ఆధ్వర్యంలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడుస్తోందన్నారు. ప్రభుత్వం సంక్షేమం తో పాటు అభివృద్ధి కి వేల కోట్లు నిధులు మంజూరు చేసిందని వివరించారు. చోడవరానికి అదనంగా మరో రూ 158 కోట్లు నిధులు సీఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపిపి పైల రాజు, వైస్ ఎంపిపి దంట్ల రమణ, ఎం.భవాని ప్రసాద్, డిసిఎంఎస్ డైరెక్టర్ గుమ్ముడు సత్య దేవ్, ఎంపిటిసి ఫోరమ్ అధ్యక్షులు పూడి దేవ, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తలారి ఆదిమూర్తి పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ధర్మశ్రీ

క్యాష్ అవార్డు అందిస్తున్న హనుతేజ్

కోచ్ ప్రియాంకకు సత్కారం

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:వూషు కోచ్ వేపాడ ప్రియాంకను క్యాష్ అవార్డుతో లలిత నర్సింగ్ హోమ్ డాక్టర్ హనుతేజ్ సత్కరించారు. ప్రియాంక చోడవరం నుండి వచ్చి నర్సీపట్నం వచ్చి ఇక్కడ ఎస్సీ హాస్టల్‌లో చదువుకుంటూ బాక్సింగ్ వూషూ గేమ్స్‌లలో అనేక నేషనల్ టోర్నమెంట్‌లో విజేతగా నిలిచింది. ఆమె స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా పాటియాలా, పంజాబ్‌లో ఎన్ఐఎస్ కోచ్ ఎన్ఐఎస్ కోచ్ కోర్సులో ఏ గ్రేడ్ సాధించి వచ్చినందుకు పలువురు అభినందించారు. ఈ కోర్సు చేసేందుకు లలితా నర్సింగ్ హోమ్ హాస్పటల్ డాక్టర్ ఎ.హనుతేజ(ఆర్థో స్పెషలిస్ట్) 30వేల ఆర్థిక సహాయిన్న అందించినట్లు సీనియర్ కోచ్ శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రియాంక మాట్లాడుతూ నర్సీపట్నంలో ఎందరో తనలా క్రీడాకారులు ఉన్నారని, వారంతా ఆర్థిక స్థోమత లేక రాష్ట్ర స్థాయికి కూడా వెళ్లలేని పరిస్థితిలోఉన్నారన్నారు. స్పోర్ట్స్ హాస్టల్ ఉంటే బాగుంటుందన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాలు

పరీక్షిస్తున్న వైద్యురాలు

ప్రజాశక్తి- కోటవురట్ల: మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలికల పాఠశాల ఆవరణలో జగనన్న ఆరోగ్య ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రోగులకు వైద్య సేవలు అందించారు.సుమారు 246మంది వరకు వైద్య సేవలు అందించినట్లు డాక్టర్ సంతోష్ కుమార్ తెలిపారు. గతంలో పరీక్షలు నిర్వహించిన వారికి కంటి అద్దాలు అందజేసినట్లు తెలిపారు.

రోలుగుంట:మండలంలోని కొంతలం గ్రామంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుంచంగి వంశీ రవీంద్ర మాట్లాడుతూ, పేదలకు తమ గ్రామంలోనే మెరుగైన వైద్యం అందించాలని ఉద్దేశంతో ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అన్ని రకాల చికిత్స లకు వైద్యులు ప్రజల వద్దకే వచ్చి వైద్య సేవలు అందిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుంచంగి హరిబాబు, ఎంపిటిసి బంటు నానాజీ, వాలంటీర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎపిఒ

ఉపాధి పనులపై సామాజిక తనిఖీ

ప్రజాశక్తి-కోటవురట్ల:మండల వ్యాప్తంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా ఈనెల 6న నిర్వహించనున్న 16 విడత సామాజిక తనిఖీ కార్యక్రమంలో భాగంగా 2022-2023 ఆర్థిక సంవత్సరంలో జరిగిన పనులపై సామాజిక తనిఖీలను అధికారులు చేపడుతున్నారు. 25గ్రామాల్లో ఈజీఎస్, సెర్ప్, హౌసింగ్, పంచాయతీరాజ్, వెటర్నరీ, అటవీ శాఖ, ఆర్డబ్ల్యూఎస్‌పై ఆరా తీస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం అత్తాహెబాట్ పేట, రామచంద్రాపురం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల పనితీరుల నివేదికను ఈనెల ఐదున సామాజిక తనిఖీ సభలో వెల్లడిస్తామని ఏపీవో గంగు నాయుడు తెలిపారు.

రసాభాసగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

-సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:మున్సిపల్ చైర్ పర్సన్ బోదపాటి సుబ్బలక్ష్మి అధ్యక్షతన శుక్రవారం జరిగిన నర్సీపట్నం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం రసాభాసగా సాగింది. టిడిపి, వైసిపి కౌన్సిలర్ల మధ్య తీవ్ర స్థాయిలో వాగ్వివాదం చోటుచేసుకుంది. మున్సిపల్ వైస్ చైర్మన్లు కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ మున్సిపాలిటీ అభివృద్ధికి అడ్డుపడుతుందని ఆరోపించారు. దీనిపై స్పందించిన టిడిపి కౌన్సిలర్ ధనిమిరెడ్డి మధు ఆరోపణలను తిప్పికొట్టారు టిడ్కో గృహాలను లబ్ధిదారులకు పంపిణీ చేయాలంటూ టిడిపి కౌన్సిలర్ రామరాజు బ్యానర్ పట్టుకొని నిరసన తెలిపారు. లబ్ధిదారుల ఇబ్బందులను పరిగణలోకి తీసుకొని తక్షణమే గృహాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం జరగడంతో మున్సిపల్ చైర్ పర్సన్ సుబ్బలక్ష్మి సమావేశాన్ని వాయిదా వేశారు.

ఘర్షణ పడుతున్న సభ్యులు

నినాదాలు చేస్తున్న సిపిఎం నేత అప్పలరాజు, తదితరులు

రైల్వే రిజర్వేషన్ కౌంటర్ పునరుద్ధరణకు ధర్నా

ప్రజాశక్తి-యస్.రాయవరం:మండలంలో నర్సీపట్నం రోడ్డు రైల్వేస్టేషన్‌లో 2023 డిసెంబర్ 24 నుండి రైల్వే రిజర్వేషన్‌లను రైల్వే అధికారులు నిలుపుదల చేయడంపై ప్రయాణికులు స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు శుక్రవారం మాట్లాడుతూ, ఈ ప్రాంత ప్రయాణికులు రిజర్వేషన్‌కు ఇరవై కిలోమీటర్లు దూరంలో ఉన్న తుని, ఎలమంచిలి రైల్వేస్టేషన్‌కు వెళ్లి చేయించుకోవాల్సి వస్తుందన్నారు. దీంతో ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. .ఈ ప్రాంత ప్రయాణికులు సౌకర్యార్థం వెంటనే రిజర్వేషన్ కౌంటర్ పున్నప్రారంబించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఎం.సత్యనారాయణ, భాస్కర్ పాల్గొన్నారు.

ఎఇకి వినతిపత్రం అందజేస్తున్న వీసం, రైతులు

పగటి వేళలో విద్యుత్ సరఫరాకు వినతి

ప్రజాశక్తి -నక్కపల్లి: రైతుల వ్యవసాయ బోరులకు పగటిపూట విద్యుత్ సరఫరా చేయాలని రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ కోరారు. మండలంలోని నెల్లిపూడి, వేంపాడు, గునుపూడి, డి ఎల్ పురం గ్రామాల్లో రైతులకు వ్యవసాయ బోర్లకు విద్యుత్ సరఫరా పగలు కాకుండా రాత్రులు సరఫరా చేయడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని పగటిపూట విద్యుత్ సరఫరా చేయాలను కోరుతూ శుక్రవారం ఉపమాక సబ్ స్టేషన్ వద్ద ట్రాన్స్ కో ఏఈ కృష్ణకు రైతులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నెల్లిపూడి పంచాయతీ సర్పంచ్ సురేష్ వర్మ, సురేష్ రాజు, రైతులు పాల్గొన్నారు.

సత్తా చాటిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

కెజిబివి విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి-మాకవరపాలెం:నియోజకవర్గ స్థాయి ఆడుదాం ఆంధ్ర వాలీబాల్ పోటీల్లో మాకవరపాలెం కేజీబివి విద్యార్థినీలు ద్వితీయ స్థానంలో గెలుపొందినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.త్రివేణి తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిపి రుత్తల సత్యనారాయణ, మండల వైసిపి అధ్యక్షులు రుత్తల వాసు విద్యార్థినీలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎంఇఒకు ఘన సన్మానం

ప్రజాశక్తి- పెదబయలు:మండల విద్యా శాఖాధికారి కొమ్ము కృష్ణమూర్తి రిపబ్లిక్ వేడుకల్లో ఉత్తమ అవార్డు అందుకోవడంతో మండల ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, ఎంపీ ఎలిమెంటరీ పాఠశాల, యుటిఎఫ్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయుడు ఎస్‌బి ఎల్ స్వామి, యుటిఎఫ్ నాయకులు జె.సత్యనారాయణ, గండేరు మాధవరావు పాల్గొన్నారు.

పరిహారం చెల్లించే వరకూ పనులు చేపట్టొద్దు

- వైజాగ్, చెన్నయ్ ఇండస్ట్రియల్ కారిడార్ నిర్వాసితులు

ప్రజాశక్తి -నక్కపల్లి:పూర్తిస్థాయిలో పరిహారం, ప్యాకేజీ చెల్లించే వరకు ఎటువంటి పనులు చేపట్టొద్దని నిర్వాసితులు డిమాండ్ చేశారు. వైజాగ్ - చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటులో భాగంగా శుక్రవారం మండలంలో అమలాపురం పంచాయతీ పాటిమీద గ్రామం చందనాడ రెవెన్యూ పరిధిలో స్టార్టప్ ఏరియా కింద గుర్తించిన భూములలో సరిహద్దులు ఏర్పాటు చేయడానికి ఏపిఐఐసి అధికారులు జేసిబితో పనులు చేపడుతుండగా విషయం తెలుసుకున్న రైతులు, నిర్వాసితులు అక్కడకు చేరుకుని జేసిబికి అడ్డంగా నిలబడి పనులను అడ్డగించారు. దీంతో, ఏపిఐఐసి అధికారులు, రైతుల మధ్య వాదోపవాదాలు జరిగాయి. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు రైతులకు, నిర్వాసితులకు మద్దతుగా నిలిచారు. ఏపిఐఐసి అధికారులతో మాట్లాడారు. పరిశ్రమలు ఏర్పాటు చేసి అభివృద్ధి చేయడం ఎంత అవసరమో, తరతరాలుగా భూములను నమ్ముకుని జీవిస్తున్న రైతులను ఆదుకోవడం కూడా అంతే అవసరమన్నారు. రైతుల సాగు భూములకు నష్టపరిహారం చెల్లించాలని, ఇళ్ళు కోల్పోతున్న వారికి నష్టపరిహారం, నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం ప్యాకేజీ చెల్లించాలని డిమాండ్ చేశారు. చెట్లకు పూర్తి స్థాయిలో పరిహారం చెల్లించే వరకు భూముల జోలికి రావద్దని స్పష్టం చేశారు. రైతులకు పూర్తిస్థాయిలో పరిహారం, ప్యాకేజీ చెల్లించకుండా భూములకు సరిహద్దులు చేపట్టడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. పరిహారం, ప్యాకేజీ పూర్తి స్థాయిలో చెల్లించిన తర్వాతే పనులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శంకర్రావు, బి.నాగేశ్వరరావు, అప్పారావు, చిన్నమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పనులు అడ్డగించిన నిర్వాసితులు

రెవెన్యూ అధికారులు, నాయకులు కుమ్మక్కై

గిరిజనేతరులకు భూ పట్టాలు

-సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు లోకనాథం

ప్రజాశక్తి - కొత్తకోట:రావికమతం. రోలుగుంట మండలాల సిపిఎం నేతల సమావేశం మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కె. గోవిందరావు అధ్యక్షతన జరిగింది. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు. కె.లోకనాథం, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.శంకర్రావు ముఖ్య అతిథులుగా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా లోకనాథం మాట్లాడుతూ, చోడవరం నియోజకవర్గంలో ఆదివాసి గిరిజలను సాగు చేస్తున్న భూములను రికార్డుల్లో జగనన్న రీ సర్వే పేరుతో మార్చే స్తున్నారని తెలిపారు. స్థానిక రాజకీయ నాయకుల అండదండలతో గిరిజన పట్టా భూములను గిరిజనేతరుల సాగులో ఉన్నట్టుగా రికార్డులు తయారు చేస్తున్నారని విమర్శించారు. రోలుగుంట మండలం పనసలపాడు, రావికమతం మండలం కవ్వుకుంట రెవెన్యూ పరిధిలో సాగులో ఉన్న గిరిజనులను భూములను గిరిజనేతర్లకు డి పట్టాలు ఇచ్చినట్టుగా కొత్తగా రికార్డులు తయారు చేస్తున్నారన్నారు. ఈ విధంగా నాన్ షెడ్యూల్ ప్రాంతాల్లో గిరిజనేతరులకు భూములు అప్పగించేందుకు స్థానిక రాజకీయ నాయకులు, రెవిన్యూ అధికారులు కుమ్మక్కతో రికార్డులు తారుమారు చేస్తున్నారని వీటికి వ్యతిరేకంగా ఆందోళన నిర్వహిస్తామని పేర్కొన్నారు. మాడుగుల, చోడవరం నియోజకవర్గాలకు చెందిన తెన్నేటి విశ్వనాథం పెద్దేరు జలాశయం కుడి కాలువ. కాలువలు ఆధునికరించేందుకు రూ.84 కోట్లు నిధులు కేటాయిస్తూ ప్రత్యేక జీవో విడుదల చేశారన్నారు. నిధులు ఉన్నా ఇప్పటి వరకూ టెండర్లు పిలవలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అతివృష్టి అనావృష్టి వస్తే కనీసం రైతులను ఆదుకోలేదన్నారు. తక్షణమే పెద్దేరు కుడుకాలువ ఆధునికరణ చేయాలని, లేకుంటే ఈనెల 16న మండలంలో బంద్ నిర్వహించాలని పిలుపునిచ్చారు.

మాట్లాడుతున్న లోకనాథం

విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై వినతులు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్, పీస్ రేటు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ శుక్రవారం విశాఖపట్నం జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ (జెసిఎల్), డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ (డిసిఎల్)లకు ఎపి విద్యుత్ ట్రేడ్ యూనియన్ స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు ఆర్‌కెఎస్‌వి.కుమార్, సత్యారావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న వారి సమస్యలను పరిష్కరిస్తామని గతంలో ఇచ్చిన హామీలను గుర్తుచేశారు. ఐదేళ్లు కావొస్తున్నా అవేవీ నెరవేరలేదని తెలిపారు. ఈ క్రమంలో ఎపి విద్యుత్ ట్రేడ్ యూనియన్ స్ట్రగుల్ కమిటీ రాష్ట్ర వ్యాప్తంగా కార్యాచరణకు సిద్ధమైందన్నారు. ఈ నెల 5న అన్ని జిల్లాల కలెక్టర్లకు వినతిపత్రాలు ఇవ్వాలని, 8న అన్ని సర్కిల్ ఆఫీసుల వద్ద ధర్నాలు చేయాలని, ఫిబ్రవరి 12 నుంచి విజయవాడలో రిలే నిరాహార దీక్షలు చేపట్టాలని నిర్ణయించామన్నారు.

వినతిపత్రం ఇస్తున్న ఎపి విద్యుత్ ట్రేడ్ యూనియన్ స్టగుల్ కమిటీ నాయకులు

కేంద్ర బడ్జెట్‌లో ఉత్తరాంధ్రకు మరోసారి అన్యాయం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌లో మరోసారి ఆంధ్రప్రదేశ్‌కి, ముఖ్యంగా ఉత్తరాంధ్రకి తీవ్ర అన్యాయం జరిగిందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు అన్నారు. శుక్రవారం రైల్వే స్టేషన్ ప్రధాన ద్వారం వద్ద ఆ పార్టీ జిల్లా సమితి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. దీనికి ముందుగా సిపిఐ కార్యాలయం అల్లిపురం నుంచి స్టేషన్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ రైల్వే జోన్ విషయంలో కేంద్రం మోసగించిందన్నారు. బిజెపి, వైసిపి కలిసి రాష్ట్రానికి అన్యాయం చేస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జిఎస్‌జె.అచ్యుతరావు, రెహమాన్, కసిరెడ్డి సత్యనారాయణ పాల్గొన్నారు.

లైఫ్ గార్డ్స్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విశాఖపట్నం బీచ్ అందాలను తిలకించేందుకు ఎంతోమంది సందర్శకులు, పర్యాటకులు నిత్యం వస్తూ బీచ్‌లోకి ఆటవిడుపుగా వెళ్లి ప్రమాదవశాత్తు ప్రాణాపాయ స్థితికి చేరుకుంటున్నారని, వారిని రక్షించేందుకు జివిఎంసి ఏర్పాటు చేసిన లైఫ్ గార్డులు చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమని జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ అన్నారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గురువారం బీహార్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు పర్యాటకులు రుషికొండ బీచ్‌లోనికి దిగి ప్రమాదవశాత్తు మునిగిపోతుండగా లైఫ్ గార్డ్స్ కె.రాజు, టి.సతీష్‌లు తమ ప్రాణాలకు తెగించి రక్షించారని తెలిపారు.

తాగునీటి బోరు ఏర్పాటు

ప్రజాశక్తి-అనంతగిరి రూరల్:మండలంలో పినకోట పంచాయతీ పరిధిలో ఉన్న అన్ని గ్రామాలకు తాగునీటి సమస్య రాకుండ పరిష్కారానికి తన వంతు కషి చేస్తానని పినకోట పంచాయతీ సర్పంచ్ గణేష్ తెలిపారుశుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, పినకోట పాఠ శాలలో విద్యార్థుల ఇబ్బందులు దృష్టిలో పెట్టు కొని ఆశిష్ కమ్యూనిటీహెల్త్ సంస్థ సహకారంతో బోరు వేయిస్తున్నానన్నారు ఈ కార్యక్రమం లో పాఠశాల హెచ్ఎం సొంబాబు, డిప్యూటీ వార్డెన్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.